


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 195 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శుక్రవారం 04 - సెప్టెంబర్ - 2026 | వెల రూ. 5 /-



# ఓల్డ్ సిటీ సమగ్రాభివృద్ధే లక్ష్యం

- సీఎం రేవంత్ రెడ్డి

- రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ ఒరిజినల్ సిటీని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ.
- చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు నిర్మించిన స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభం.
- చంచల్‌గూడ డిగ్రీ కాలేజీ అభివృద్ధికి రూ. 25 కోట్లు మంజూరు.
- డిసెంబర్‌లో గౌలిగూడ - చాంద్రాయణగుట్ట మెట్రో పనుల ప్రారంభం.



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** చారిత్రక హైదరాబాద్ ఒరిజినల్ సిటీ (ఓల్డ్ సిటీ) ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి రాజకీయాలకు అతీతంగా శాయశక్తులా ప్రయత్నం చేస్తామనీ, దేశంలోనే అభివృద్ధి చెందిన అతిపెద్ద నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామనీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు 3.2 కి.మీ. మేర నిర్మించిన స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సందర్భంగా చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించిన ......

2

# కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ గవర్నర్ కు రేవంత్ రెడ్డి లేఖ.. చిన్నారెడ్డిపై వేటు

- పార్టీలో నెలకొన్న వివాదాలకు తెరదించిన కాంగ్రెస్ అధిష్ఠానం
- సురేఖను కేబినెట్ నుంచి తొలగించేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
- ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డి తొలగింపు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్, పార్టీలో నెలకొన్న తీవ్ర వివాదాలకు అధిష్ఠానం తెరదించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలిగించేందుకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, ఆమెను బర్తరఫ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సురేఖ స్వచ్ఛందంగా రాజీనామా చేసేందుకు నిరాకరించిన నేపథ్యంలో, ఆమెను కేబినెట్ ...

2

## డాలర్‌పై రూపాయి పంజా..

ఏకంగా 47 పైసలు లాభం..!



- ఐఐటీ బాంబే, ఐసీఎంఆర్ పరిశోధకుల కీలక ఆవిష్కరణ
- ప్రయోగశాలలో 'ప్లాసెంటా ఆన్ చిప్' రూపకల్పన
- గర్భిణులకు ఇచ్చే మందుల భద్రతపై అధ్యయనానికి మార్గం సుగమం
- జంతు ప్రయోగాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడనున్న నమూనా
- గర్భధారణ సమస్యలపై పరిశోధనలకు ఎంతో ప్రయోజనకరం

2

## నా బర్తరఫ్ కోసం అధిష్ఠానాన్ని రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు

- కొండా సురేఖ



- క్యాబినెట్ నుంచి బర్తరఫ్‌ను ధ్రువీకరించిన కొండా సురేఖ
- రేవంత్‌పై సురేఖ సంచలన ఆరోపణలు
- తన వివరణ తీసుకోలేదన్న సురేఖ
- నలుగురు నేతలపై కుట్ర ఆరోపణలు
- కూతురు వ్యాఖ్యలను ఆయుధంగా మార్చారని ఆరోపణ

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** మంత్రి పదవి నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సురేఖను తొలగించకపోతే తాను తప్పుకొంటానని అధిష్ఠానాన్ని రేవంత్ బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు. లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకముందే.. తన బర్తరఫ్‌ను ఆమె ధ్రువీకరించారు. ఈ సందర్భంగా టీవీ9తో మాట్లాడిన సురేఖ పలు కీలక విషయాలను వెల్లడించారు. తనను తొలగించే ముందు కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. తన వివరణ కూడా తీసుకోలేదని, రాజీనామా చేయాలని కూడా ఎవరూ చెప్పలేదన్నారు. అధిష్ఠానం నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదని చెప్పారు. తనతో మాట్లాడి వివరణ తీసుకుని ఉండాల్సిందని అన్నారు.

2

## నేపాల్‌లో జల ప్రళయం..

బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్



- నేపాల్‌లో వరదలకు జెఫ్రే పవర్ సబ్ స్టేషన్ పూర్తిగా ధ్వంసం
- బురదలో కూరుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, యంత్ర పరికరాలు
- వివిధ ప్రాజెక్టుల వద్ద 900 మంది కార్మికుల ఆచూకీ గల్లంతు
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న భారత్, చైనా బృందాలు
- జల విద్యుత్‌పై ఆధారపడిన నేపాల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర దెబ్బ
- అర్చులకు ప్రభుత్వ నిర్ణయంతో ఊరట

2

# 36 వేల కి.మీ ఎత్తు నుంచి భారత్‌పై నిఘా..

- ఈఓఎస్-05తో ఇస్రో భారీ ప్రయోగం!

- సెప్టెంబర్ 4న ఈఓఎస్-05 ప్రయోగం
- తెల్లవారుజామున 2.55 గంటలకు లాంచ్
- జీఎస్ఎల్‌వీ-ఎఫ్17తో ఉపగ్రహ ప్రయోగం
- దాదాపు 36 వేల కి.మీ. ఎత్తులో నిఘా
- సరిహద్దులు, తీరాలపై నిఘాకు ఉపయోగం



**నేటి శుభోదయ, డెస్క్ :** దాదాపు ఎనిమిది నెలల విరామం తర్వాత ఇస్రో మరో కీలక ప్రయోగా నికి సిద్ధమైంది. వరుసగా రెండు పీఎస్ఎల్‌వీ ప్రయోగాలు విఫలమైన నేపథ్యం లో.. ఈసారి జీఎస్ఎల్‌వీ-ఎఫ్17తో ప్రతిష్ఠాత్మక మిషన్‌ను చేపట్టనుంది. సెప్టెంబర్ 4న తెల్లవారుజామున 2.55 గంటలకు శ్రీహరి కోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ మిషన్‌లో ఈఓఎస్-05 ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌ను అంతరిక్షంలోకి పంపనున్నారు. భూమికి దాదాపు 36 వేల కిలోమీటర్ల ఎత్తులో పనిచేసే ఈ ఉపగ్రహం.. భారత్‌కు ఆకాశం నుంచి నిరంతర నిఘా సామర్థ్యాన్ని అందించనుంది. దేశ భూభాగం, తీరప్రాంతాలు, వాతావరణ వ్యవస్థలు, విపత్తులకు గురయ్యే ప్రాంతాలను ఎప్పటికప్పుడు గమనించేందుకు ఇది ఉపయోగపడుతుంది. హై రిజల్యూషన్ కెమెరా ద్వారా సరిహద్దుల భద్రతకు కూడా ..

2

## ములుగు జిల్లాలో విషాదం..

మందుపాతర పేలి

## గిరిజనుడి మృతి



- ములుగు జిల్లా కర్రెగుట్టల్లో మందుపాతర పేలుడు
- వెదుల్లచెరువు కాలనీకి చెందిన గిరిజనుడు మడకం నాగేశ్వరరావు మృతి
- వెదురు బొంగుల సేకరణకు వెళ్లగా ఘటన
- గతంలో మావోయిస్టులు అమర్చినట్లు పోలీసుల అనుమానం

2

## హైదరాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం..

'గంజా క్వీన్' నీతూ బాయిపై ఈడీ రైడ్స్



2

# వృద్ధురాలిని భుజాన ఎత్తుకుని స్టెప్పులేసిన మల్లారెడ్డి..

- వృద్ధురాలిని భుజాలపై ఎత్తుకుని డ్యాన్స్ చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన
- మేడ్చల్ జిల్లా ఎదులాబాద్‌లో జరిగిన రైతు సమ్మేళనంలో ఘటన

**నేటి శుభోదయ, మేడ్చల్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. ఒక నిరసన కార్యక్రమంలో భాగంగా ఆయన ఓ వృద్ధురాలిని భుజాలపై ఎత్తుకుని ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిందని, ఈ కాలంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపిస్తూ తెలంగాణవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పరిధిలోని ఎదులాబాద్‌లో ఎమ్మెల్యే మల్లారెడ్డి రైతుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తూ, మల్లారెడ్డి అనూహ్యంగా అక్కడున్న ఓ వృద్ధురాలిని తన భుజాలపైకి ఎత్తుకున్నారు. అనంతరం ఆమెతో కలిసి ఉత్సాహంగా స్టెప్పులేస్తూ అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ఘటనను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.



# ఓల్డ్ సిటీ సమగ్రాభివృద్ధే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** ముఖ్యమంత్రి, హైదరాబాద్ ఒరిజినల్ సిటీకి పలు వరాలు ప్రకటించారు. చంచల్‌గూడ డిగ్రీ కాలేజీ అభివృద్ధికి రూ. 25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలుపుతూ, నెల రోజుల్లోగా జీవో జారీ చేయడమే కాకుండా వచ్చే ఏడాదిన్నరలోగా పనులు పూర్తయ్యేలా పర్యవేక్షించాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలాకు సూచించారు. ఈ వేదికగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ప్రస్తావించిన అభివృద్ధి పనులన్నింటినీ మంజూరు చేస్తామని, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేస్తుందని స్పష్టం చేశారు. రూ. 500 కోట్లతో మీరాలం ట్యాంకును అత్యద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని, ఆరాంఘర్ ఫ్లైఓవర్, శాస్త్రిపురంలో ఫ్లైఓవర్‌ను పూర్తి చేశామని, అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులు, రోడ్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే భూసేకరణ ప్రక్రియ పూర్తి కావచ్చిన నేపథ్యంలో వచ్చే డిసెంబర్‌లో గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట మెట్రో రైలు విస్తరణ పనులు ప్రారంభిస్తామని వివరించారు.

## కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ గవర్నర్ కు రేవంత్ రెడ్డి లేఖ.. చిన్నారెడ్డిపై వేటు

**మొదటిపేజీ తరువాయి..** నుంచి తొలిగించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు అధికారికంగా సిఫారసు లేఖను పంపించారు. కొండా సురేఖ కుమార్తె సీఎంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, ఆ తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలు కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ సిఫారసులకు, చివరికి బర్తరఫ్‌కు దారితీశాయి. మరోవైపు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన సీనియర్ నేత చిన్నారెడ్డిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వేటు వేసింది. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి ని ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా నియమించింది. వీటితో పాటు ఇతర కీలక పదవుల్లోనూ ప్రభుత్వం నియామకాలు చేపట్టింది. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణిలను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.

## నా బర్తరఫ్ కోసం అధిష్ఠానాన్ని రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు

**- కొండా సురేఖ**

**మొదటిపేజీ తరువాయి..** తనపై వేం నరేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కొండల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి కుట్ర చేశారని సురేఖ ఆరోపించారు. అయితే తదుపరి కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. తాను తప్పు చేశాననే భావన లేదన్నారు. తన కుమార్తె కొండా సుస్మిత మాట్లాడిన మాటలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి రాజకీయంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సుస్మిత స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఆమె అభిప్రాయాలను తాము ఖండించాల్సిన అవసరం లేదన్నారు. ఆమెతో తాము మాట్లాడించలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని చాలామంది విమర్శిస్తున్నా.. తన విషయంలోనే ఎందుకు ఇంత తీవ్రంగా స్పందించారో సీఎం ఆత్మపరిశీలన చేసుకోవాలని సురేఖ అన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారిలో తామే ముందున్నామని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత తాను ఎక్కువగా అభిమానించింది రేవంత్‌రెడ్డినేనని చెప్పారు. ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన లేదని సురేఖ స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై తమకు అభిమానం ఉందన్నారు. 2018లో కూడా ఇదే “దుష్టశక్తులు” తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నాయని, అందుకే అప్పట్లో బీఆర్ఎస్ వైపు చూడాల్సి వచ్చిందని చెప్పారు. అన్ని విషయాలను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వివరించినట్లు వెల్లడించారు.

## డాలర్‌పై రూపాయి పంజా.. ఏకంగా 47 పైసలు లాభం!

**మొదటిపేజీ తరువాయి..** అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ నేడు భారీగా బలపడింది. ఉదయం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే రూపాయి ఏకంగా 47 పైసలు లాభపడి 94.26 వద్ద నిలిచింది. నిన్న మార్కెట్ ముగిసే సమయానికి రూపాయి విలువ 94.97గా ఉన్న సంగతి తెలిసిందే. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) చేపట్టిన ప్రత్యేక పథకాల ద్వారా దేశంలోకి భారీగా విదేశీ నిధులు తరలిరావడమే రూపాయి బలోపేతానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. విదేశీ కరెన్సీ సమీకరణ పథకాల ద్వారా భారత్ ఏకంగా 136.38 బిలియన్ డాలర్లను ఆకర్షించినట్లు ఆర్‌బీఐ నివేదించింది. మార్కెట్ వర్గాలు సుమారు 100 బిలియన్ డాలర్లు వస్తాయని అంచనా వేయగా, అంతకుమించి నిధులు రావడం రూపాయికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ నిధుల్లో ఎక్కువ భాగం ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (ఎఫ్‌సీఎన్ఆర్) డిపాజిట్ల రూపంలో రాగా, ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ ద్వారా 3.89 బిలియన్ డాలర్లు, ఓవర్సీస్ ఫారిన్ కరెన్సీ బారోయింగ్స్ ద్వారా 5.26 బిలియన్ డాలర్లు సమకూరాయి. ఇదే సమయంలో ఇతర ఆసియా కరెన్సీలు కూడా పుంజుకోవడం, యూఎస్ డాలర్ ఇండెక్స్ 99.50 స్థాయికి దిగువకు పడిపోవడం వంటి అంశాలు కూడా రూపాయికి కలిసొచ్చాయి. జపాన్ యెన్ బలపడటం డాలర్‌పై ఒత్తిడి పెంచింది. ఈ నెలలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచవచ్చన్న అంచనాల నేపథ్యంలో, రాబోయే అమెరికా ఆర్థిక డేటా, ఫెడ్ అధికారుల ప్రకటనలపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించాయి. అంచనాలకు మించి వచ్చిన విదేశీ నిధులు, ఆర్‌బీఐ మద్దతు, సానుకూల అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో సమీప భవిష్యత్తులో రూపాయి స్థిరంగా కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ములుగు జిల్లాలో విషాదం.. మందుపాతర పేలి గిరిజనుడి మృతి

**మొదటిపేజీ తరువాయి..** ములుగు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో పాత మందుపాతర పేలి ఓ గిరిజనుడు ప్రాణాలు కోల్పోయాడు. వెదుల్లచెరువు కాలనీకి చెందిన మడకం నాగేశ్వరరావు (35) అనే వ్యక్తి ఈ ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే, నాగేశ్వరరావు వెదురు బొంగుల సేకరణ కోసం కర్రెగుట్టల్లోకి వెళ్లారు. ఈ క్రమంలో గతంలో మావోయిస్టులు అమర్చినట్లుగా భావిస్తున్న మందుపాతరపై ఆయన కాలు వేయడంతో అది ఒక్కసారిగా పేలింది. ఈ పేలుడు ధాటికి నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర కలకలం రేగగా, మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. గతంలో ఈ ప్రాంతం మావోయిస్టులకు కేంద్రంగా ఉండేదని, వారు అప్పట్లో అమర్చిన మందుపాతరలు ఇంకా భూమిలో ఉండే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఏడాది ఆరంభంలో కూడా ఇదే ప్రాంతంలో మందుపాతరను నిర్వీర్యం చేస్తుండగా ఓ జవాన్ గాయపడిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, అటవీ ప్రాంతంలో అనుమానాస్పద వస్తువులు లేదా వైర్లు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. ప్రస్తుతం కర్రెగుట్టల పరిసరాల్లో మరిన్ని మందుపాతరలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు.

## 36 వేల కి.మీ ఎత్తు నుంచి భారత్‌పై నిఘా..

**- ఈఓఎస్-05తో ఇస్రో భారీ ప్రయోగం..!**

**మొదటిపేజీ తరువాయి..** తోడ్పడనుంది.. ఈఓఎస్-05ను సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టేలా మిషన్‌ను రూపొందించారు. జియోసింక్రోనస్ ఆర్బిట్ నుంచి పనిచేసే తొలి భారతీయ ఇమేజింగ్ శాటిలైట్‌గా ఈఓఎస్-05 ప్రత్యేకత సాధించనుంది. దీని ప్రయోగ బరువు సుమారు 2,367 కిలోలు. ఈ ప్రయోగానికి ఉపయోగిస్తున్న జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ 51.7 మీటర్ల ఎత్తు ఉంటుంది. లిఫ్టాఫ్ సమయంలో దాని బరువు 420.5 టన్నులు. మూడు దశలతో రూపొందిన ఈ రాకెట్‌లో 4 మీటర్ల వ్యాసం ఉన్న పేలోడ్ ఫెయిరింగ్ ఉంటుంది. మొదటి దశలో భారీ ఎస్-139 ఘన ఇంధన మోటార్‌తో పాటు నాలుగు ద్రవ ఇంధన బూస్టర్లు పనిచేస్తాయి. ఎస్-139లోనే 138 టన్నుల ఘన ఇంధనం ఉంటుంది. నాలుగు బూస్టర్లలో కలిపి సుమారు 170 టన్నుల యూహెచ్25, నైట్రోజన్ టెట్రాక్సైడ్ ఇంధనాలు ఉంటాయి. రెండో దశలో ద్రవ ఇంధన సాంకేతికతను ఉపయోగించారు. ఇందులో 42 టన్నుల యూహెచ్25, డైనైట్రోజన్ టెట్రాక్సైడ్ ఉంటాయి. చివరి దశలో భారతీయ క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్ సీయూఎస్-5 కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో లిక్విడ్ హైడ్రోజన్, లిక్విడ్ ఆక్సిజన్‌తో కలిపి 15 టన్నుల క్రయోజెనిక్ ఇంధనం ఉంటుంది. చివరి దశ తన పని పూర్తిచేసిన తర్వాత ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. ఆ తర్వాత భూమిపైకి నిరంతర నిఘా అందించే ఈ ‘హాక్ ఐ’ తన అసలు పని మొదలుపెట్టనుంది.

## నేపాల్‌లో జల ప్రళయం.. బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్

**మొదటిపేజీ తరువాయి..** నేపాల్‌ను భారీ వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఆగస్టు 26న సంభవించిన ఆకస్మిక వరదల ధాటికి ఆ దేశంలోని జల విద్యుత్ రంగం తీవ్రంగా దెబ్బతింది. చైనా సరిహద్దుకు సుమారు 84 కిలోమీటర్ల దూరంలో ఉన్న గల్ఛీ ప్రాంతంలోని 'జెహ్రే' పవర్ సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగి బురదలో కూరుకుపోయింది. త్రిశూలి నదికి ఆనుకొని ఉన్న ఈ విద్యుత్ కేంద్రం మొత్తం బురదమయమైంది. ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర యంత్ర పరికరాలు ధ్వంసమై బురదలో కూరుకుపోయాయి. ప్రస్తుతం నేపాల్ సైనిక దళాల సహాయక చర్యల్లో నిమగ్నమై, బురదలో కూరుకుపోయిన యంత్రాలను వెలికితీసేందుకు శ్రమిస్తున్నాయి. నదీ తీరం వెంబడి ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపడిన విద్యుత్ తీగలు వరద ఉద్ధృతికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. వరద సంభవించిన సమయంలో విధుల్లో ఉన్న రమేశ్ అనే ఎలక్ట్రీషియన్ ఆ భయానక పరిస్థితులను వివరించారు. "ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వస్తోందన్న హెచ్చరికలతో ప్రాణాలు కాపాడుకోవడానికి కొండపైకి పరుగులు తీశాం. చూస్తుండగానే నీటి మట్టం అకస్మాత్తుగా పెరిగి, సబ్‌స్టేషన్‌ను పూర్తిగా ముంచేసింది" అని ఆయన తెలిపారు. స్టేషన్ గోడలపై పైకప్పు వరకు కనిపిస్తున్న నీటి మరకలు వరద బీభత్సాన్ని చాటిచెబుతున్నాయి. ఈ విపత్తు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా వివిధ జల విద్యుత్ ప్రాజెక్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సుమారు 900 మంది కార్మికులు, ఉద్యోగుల ఆచూకీ ఆగస్టు 26 నుంచి లభించడం లేదు. వీరిలో అధిక శాతం మంది సొరంగాల్లో చిక్కుకుపోయి ఉంటారని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సహాయక చర్యల్లో నేపాల్ బృందాలకు భారత్, చైనాలకు చెందిన నిపుణులు కూడా సహకరిస్తున్నారు. జల విద్యుత్ ఉత్పత్తి, ఎగుమతులపైనే ప్రధానంగా ఆధారపడే నేపాల్ ఆర్థిక వ్యవస్థకు ఈ విపత్తు పెను సవాలుగా మారింది.

## హైదరాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం.. 'గంజా క్వీన్' నీతూ బాయిపై ఈడీ రైడ్స్

**మొదటిపేజీ తరువాయి..** గంజాయి అక్రమ రవాణా కేసుల్లో కీలక నిందితురాలిగా ఉన్న నీతూ బాయి అలియాస్ ‘గంజా క్వీన్’కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లోని 9 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. నీతూ బాయి, ఆమె అనుచరులతో సంబంధం ఉన్న నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ దాడులు నగరంలో కలకలం రేపాయి. తెలంగాణ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం 'ఈగల్' (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్), ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ గతంలో నీతూ బాయి, ఆమె ముఠాపై నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ ఈ మనీలాండరింగ్ విచారణను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 'నశా ముక్త్ భారత్' ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల కేసులపై కేంద్ర ఏజెన్సీలు తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే ఈ సోదాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన పలు కేసుల్లో నీతూ బాయి పరారీలో ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి. ఈగల్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసిన ఈడీ, గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయం, దానిని ఎలా మళ్లించారనే దానిపై దృష్టి సారించింది. ముఖ్యంగా ఈ అక్రమ వ్యాపారం ద్వారా సంపాదించిన కోట్లాది రూపాయలను హవాలా మార్గాల్లో తరలించినట్లు ఈడీ బలంగా అనుమానిస్తోంది. గంజాయి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బుతో అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై ఈడీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ సోదాల్లో భాగంగా అక్రమ ఆర్జనలకు సంబంధించిన ఆధారాలు, ఆస్తి పత్రాలు, బ్యాంకు ఖాతాలు, ఇతర రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గంజాయి వ్యాపారం ద్వారా వచ్చిన డబ్బును కుటుంబ సభ్యులు లేదా బినామీల పేర్లతో స్థిరాస్తులు, ఇతర ఆస్తులలో పెట్టుబడిగా పెట్టారా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. నానక్‌రామ్‌గూడలోని లోథా బస్తీలో ఉన్న నీతూ బాయి నివాసం, గంజాయి రిటైల్ అమ్మకాలకు అడ్డాగా మారిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఆమె భర్త మున్నా సింగ్, కుమారులు గౌతమ్, గోవింద్, కుమార్తె ఈ వ్యాపారంలో పాలుపంచుకుంటూ గంజాయి ప్యాకింగ్, అమ్మకాలలో సహాయం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈగల్ అధికారులు జరిపిన దాడుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సహా పలువురు బానిసలు ఆమె ఇంటి నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. అయితే, పలు కేసుల్లో నిందితురాలిగా ఉన్నప్పటికీ నీతూ బాయి అధికారులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతోంది. 2024లో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) ఆమె నివాసంపై దాడి చేసి 20 కిలోల గంజాయి, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. సోదాలు ముగిసిన తర్వాత ఈ దర్యాప్తునకు సంబంధించిన పూర్తి వివరాలను ఈడీ వెల్లడించే అవకాశం ఉంది.

## మోదీని అడిగే దమ్ముందా?.. తెలంగాణ బీజేపీ నేతలకు పొన్నం సవాల్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని



పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం

- **కాంగ్రెస్ అంటేనే దగా, మోసం : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**






**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసమని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు.జిల్లాలోని ఏ గ్రామంలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ముక్కు నేలకు రాయడానికి సిద్ధమని, అలా నిరూపించే దమ్ము కాంగ్రెస్ నాయకులకు ఉందా అని వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సవాల్ విసిరారు.రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సు సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూరైతు రుణమాఫీ రూ. 2 లక్షల వరకు పూర్తిగా మాఫీ చేస్తామని 100రోజుల్లోపే అమలు చేస్తామని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక బడ్జెట్ కోతలు పెడుతూ కేవలం అరకొరగా మాత్రమే రుణమాఫీ పూర్తి చేశారు. ఏ గ్రామానికి వెళ్లినా మెజారిటీ రైతులకు రుణమాఫీ కాలేదని, దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో ఏటా ఎకరానికి రూ. 10,000 చొప్పున క్రమం తప్పకుండా అందించిన 'రైతు బంధు' నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి, రైతులకు రూ. 15,000 ఇస్తామన్న హామీని పక్కన బెట్టిందని మండిపడ్డారు. కౌలు రైతులకు కానీ, రైతు కూలీలకు కానీ ఒక్క రూపాయి కూడా అందించలేదు.కేసీఆర్ పాలనలో ఎరువుల కొరత లేకుండా చూస్తే, నేడు కాంగ్రెస్ హయాంలో యూరియా కోసం యాప్‌లలో బుకింగ్స్, క్యూ లైన్లు, చెప్పులు లైన్లో పెట్టే పాత రోజులు మళ్లీ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.24 గంటల ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఇవ్వలేకపోతోందని, ట్రాన్‌ఫ◌ార్మర్లు కాలిపోతూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు, రైతులు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణ సుభిక్షంగా మారుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగుల ప్రాణాలతో చెలగాటలు వద్దు

- **ఖాళీ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పటల్ నందు ధర్నా**






**ఖమ్మం, సెప్టెంబర్ 3 , నేటి శుభోదయ :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సరైన డాక్టర్లు, మందులు, రక్త పరీక్షలు, ల్యాబ్ టెక్నీషియన్లు లేరని, హాస్పిటల్ మొత్తం అవినీతి మయంగా మారిందని రోగులకు నాణ్యమైన వైద్యం లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ హాస్పటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సూపర్డెంట్ బయటికి రావాలని, అధికారుల మొండి వైఖరి నశించాలని, సిబ్బంది పనితీరును మార్చుకోవాలని, ముగ్గురు మంత్రుల పరిధిలో ఉన్న ఈ హాస్పిటల్ అద్వానంగా మారిందని సిగ్గు సిగ్గు అని నినాదాలు చేశారు. పోలీసులతో కొంత వాదన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ ఇంత పెద్ద జిల్లా హాస్పిటల్ లో మాతా శిశు కేంద్ర హాస్పిటల్ లో మందులు లేవని, మందుల కోసం పాత హాస్పిటల్ కి రావాల్సి వస్తుందని, బాలింతలు, గర్భిణీలు లైన్లో గంటల పాటు నిలబడాల్సి వస్తుందని అదేవిధంగా మాత శిశు కేంద్రంలో లిఫ్టు పనిచేయట్లేదని ఆపరేషన్ అయిన మహిళలు రెండో స్టేరికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతూ నరక యాతన పడుతూ ఎక్కుతున్నారని రోగుల పట్ల సిబ్బంది కోపగించుకుంటున్నారని తెలిపారు. రక్త పరీక్షలు చేస్తే సరిగా రిజల్ట్ రావట్లేదని ఒక పరీక్ష ఉండి ఇంకో పరీక్ష లేకుండా ఉంటుంది, రక్త పరీక్ష సేకరించడానికి టెక్నీషియన్లు లేరు, ఎంఆర్ఐ, సిటీ స్కాన్ టెక్నీషియన్లు 24 గంటలు డ్యూటీలో ఉండట్లేదని వాళ్ళు బయట హాస్పిటల్ కి రిఫర్ చేస్తున్నారని మందుల కొరతా చాలా దారుణంగా ఉందని, ప్రైవేట్ హాస్పిటల్స్ లో పనిచేసే డాక్టర్స్ గవర్నమెంట్ హాస్పిటల్ పని చేస్తున్నారని హార్ట్ డాక్టరు న్యూరో ఫిజీషియన్ అలాంటి డాక్టర్లు ఎవరూ లేకపోవడం కేవలం టెంపరరీగా బయటి నుంచి తెప్పించుకుంటున్నారని తెలిపారు. మామూళ్ల మత్తులో వైద్యాధికారులు తేలుతున్నారని సిబ్బంది పనితీరు అద్వానంగా మారిందని సలాం తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులు పేర్లతో కొంతమంది మామూలు తీసుకుంటున్నారని సంఘాల పేరుతో బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని నలుగురు ఆర్ఎం లు ఉన్న ఇద్దరు సూపర్డెంట్లు ఉన్నా ఈ మెడికల్ కాలేజీ ఈ గవర్నమెంట్ హాస్పిటల్ లో అద్వానంగా మారడానికి ఈ మంత్రుల నిర్లక్ష్యమే కారణమని డ్యూటీ డాక్టర్లు మాత్రం కేవలం వచ్చిన పేషెంట్ కు వైద్యం చేయకుండా కేవలం మందులు రాసి పంపిస్తున్నారని ఆ మందులు రాసిన సగం మందులు ఇస్తున్నారని వెంటనే అధికారులను మార్చాలని సలాం డిమాండ్ చేశారు. కొత్తగా ఓపెనింగ్ అయిన హాస్పిటల్ వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. షుగర్ పరీక్షలు నిలిపివేశారని బిపి మందులు కొనే దొరుకుతున్నాయని, ఏఎంసీలలో ఐసియు లలో బెడ్ల శాతం పెంచాలని సలాం డిమాండ్ చేశారు. అంబులెన్స్ డ్రైవర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో పార్కింగ్లలో డబ్బులు వసూలు చేస్తున్నారని సలాం అన్నారు. సూపర్డెంట్ ఇంటిని ముట్టడిస్తామని సలాం హెచ్చరించారు. అనంతరం బాధ్యులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కే సైదా, నామ విజయకుమార్, ఎస్కే చానా, డి శేఖర్ నాయక్, చిర్రా వెంకన్న, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు సిహెచ్ దుర్గానాథ్, నాయకులు భద్రం, ఎండి మజీద్, శానిటరీ యాకూబ్, ఎస్ కే రెహమాన్, తుమ్మల గడ్డ యాకుబ్, ఎస్ కే కరీం, పాండు రాజు, శీను, అక్బర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న న్యూట్రివేవ్ ఫుడ్ ఫెస్టివల్




**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** పోషకాహారమే నేటి వేగవంతమైన ఆధునిక జీవనవిధానంలో శక్తివంతమైనదని ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు. గురువారం జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా ఐ.క్యూఏసి- డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ - గర్ల్స్ సేఫ్టీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూట్రివేవ్-ఫుడ్ ఫెస్ట్ ను ప్రారంభించి, విద్యార్థులకు సందేశాన్ని అందించారు. పోషకాహార ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించాలని కోరారు.దైనందిన జీవితంలో రోగనిరోధక శక్తి ని పెంచే ఆహారాన్ని తీసుకోవాలని కోరారు.తృణధాన్యాల వినియోగం పెరుగుతోందని తెలిపారు. విద్యార్థులు ప్రకృతిసిద్ధమైన ఆహార పదార్థాలను ప్రదర్శించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ ఎన్ శాస్త్రి,డా.శ్రీనివాస్,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, మైక్రోబయాలజీ విభాగాధిపతి అనితకుమారి, గర్ల్స్ సేఫ్టీ క్లబ్ కోఆర్డినేటర్ డా.గౌసియా వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.ఫెస్టపోటిలో ప్రతిభ చూపినవారికి బహుమతులను అందజేశారు. కాగా రానున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులకు ఆటలపోటీలను నిర్వహించారు.

# భద్రాచలం భగవాన్‌దాస్ కాలనీలో భక్తిశ్రద్ధలతో కర్ర పూజ...






**భద్రాద్రి కొత్తగూడెం , సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** భద్రాచలం పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కర్ర పూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణనాథుని ఉత్సవాలకు శ్రీకారం చుడుతూ నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి కాలనీ వాసులతో పాటు పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ కర్ర పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు గణపతిని స్మరిస్తూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణనాథుని నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు సమష్టిగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పులపాటి నాగేశ్వరరావు, కుంజ ధర్మా, సున్నం భూలక్ష్మి , శుభలక్మి, రామకృష్ణ, రాంబాబు, హరి, కుంజ సంతోష్, సాయి కౌశిక్, రాజా, మణి, నిర్మల, మాధవి ,నాగేశ్వర రావు, సందీప్, బుబమ్మ, శ్రీదేవి, శ్రీను, ఝాన్సీ, గౌరి, భాస్కర్ రావు, విష్ణు, , నందిని, లక్ష్మి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్స్ పార్క్ స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ** సిరికొండ మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పసిపాపల కేరింతలు, నృత్యాలు, పాటలతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫర్హీన్ ఉన్నిసా మాట్లాడుతూ, చిన్నారులకు చిన్నతనం నుంచే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల ప్రాశస్త్యంపై అవగాహన కల్పించేందుకే ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్కృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో పాఠశాల హెడ్‌మాస్టర్ ఆయేషా ఫాతిమా, షహనాజ్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ అభయ గణపతి స్వామి వారి 6వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్



**కొత్తపేట్; సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** కొత్తపేట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో శ్రీ అభయ గణపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అభయ గణపతి స్వామి వారి 6వ వార్షికోత్సవ వేడుకల్లో కొత్తపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, బిజెపి నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, కొత్త తిరుమల, తోట మహేందర్ యాదవ్, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరికొండలో మహిళా సమైక్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఓ ( DRDO) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని సిరికొండ మండల మహిళా సమైక్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఏపీఎం సువర్ణ గారి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల ఆర్థిక, సామాజిక పురోగతి మరియు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించారు.సమావేశంలో ఏపీఎం సువర్ణ మాట్లాడుతూ మహిళలు కేవలం గృహిణులుగానే పరిమితం కాకుండా స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జి SHG) ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా బలోపేతం కావాలి. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. సమాజంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థానాలకు ఎదగడానికి సంఘాలు ఎంతగానో తోడ్పడతాయి. వ్యాపారాలు, చిన్న తరహా పరిశ్రమలు ప్రారంభించడానికి సంఘాల ద్వారా సులభంగా రుణాలు అందుతాయి.గ్రామీణ మహిళలకు వివిధ వృత్తి నైపుణ్యాలలో శిక్షణ లభించి, సొంతంగా రాణించే శక్తి పెరుగుతుంది. సమాజంలో తమ హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు వెళ్లేలా సంఘాలు తోడ్పడతాయి.అని తెలిపారు ఈ సమావేశంలో మండల మహిళా సమైక్య ప్రతినిధులు, వివిధ స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివోఏలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పోరుబాట"లో భాగంగా నిరసన కార్యక్రమం.



**నాగోల్, సెప్టెంబరు 3 , నేటి శుభోదయ :** బిఆర్ఎస్ పోరుబాట" కార్యక్రమం నిర్వహణలో భాగంగా నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీ నందు జరిగిన పోరుబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తమ జీవితకాల సంపాదనను వెచ్చించి రూపాయి రూపాయి కూడబెట్టి కొనుగోలు చేసిన ప్లాట్లను సైతం 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ఆయా భూముల యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం వారికి న్యాయం చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తుండటం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.22ఏ సమస్యతో బాధపడుతున్న బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని అక్రమంగా 22ఏ జాబితాలో చేర్చిన భూములను పరిశీలించి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని బాధితులకు న్యాయం జరిగే వరకు "బీఆర్ఎస్ పోరుబాట" కొనసాగుతుందని సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బారసా నాయకుడు అనంతుల రాజిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,మహేష్ రెడ్డి,సతీష్ యాదవ్,పల్ల శిల్పారెడ్డి,పోచంపల్లి రాజేందర్ రెడ్డి,మద్దెల వినయ్ కుమార్,శ్యాంసుందర్ రెడ్డి,రేవంత్ గౌడ్, మరియు చుట్టుపక్కల కాలనీ అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# వేయిరోజుల పాలనలో హామీలను విస్మరించిన కాంగ్రెస్

- సిపిఐ (ఎంల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి V ప్రభాకర్ విమర్శ



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** వేయిరోజుల పాలనలో కాంగ్రెస్ప్రభుత్వం హామీలను విస్మరించింది కానీ అమలుకు నోచుకోవడం లేదని సిపిఐ (ఎంల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామంలో గురువారం నాడు సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్ అధ్యక్షతన సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ కమిటీ సభ్యులు, సిరికొండ-ధర్పల్లి సంయుక్త మండల కమిటీ సభ్యులతో పాటు ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమావేశంలోవి ప్రభాకర్ మాట్లాడుతు అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చిందని వెయ్యి రోజుల పరిపాలన సంబరాలు జరుపుకుంటున్నరు గాని హామీల అమలులో ఎందుకు దృష్టి పెట్టకుండా విస్మరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా రైతాంగానికి బోనస్ చెల్లిస్తామని చెప్పి అది ఓన్లీ సన్నపు రకము వారి ధాన్యానికి అంటూ పరిమితులు విధించడం సభబు కాదన్నారు. రుణమాఫీ కూడా కొంతమందికి చేసి చేతులు దులుపుకోవడం రైతుల్ని విస్మరించడమే అన్నారు. కార్మిక వర్గానికి ఆంక్షలు లేకుండా కటాఫ్ డేట్ తీసివేసి చేయూత పథకం కింద పెన్షన్ ఇస్తామని మొండి చేయి చూపడం సిగ్గుచేటు అన్నారు. గృహలక్ష్మి అమలుకు నోచుకోవడం లేదని, వ్యవసాయ కార్మికులకు అమలు చేస్తామన్న చేయూతను ఎందుకు ద్రుష్టి పెట్టకుండా ఎగనామం పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువత విద్యార్థులు అన్ని వర్గాల ప్రజానీకానికి హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం వల్లనే వారిని ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని రేవంత్ రెడ్డి కూడా ఇలానే హామీలను నెరవేర్చడంతో మీనా వేషాలు లెక్కిస్తే కెసిఆర్ గతి పడుతుందని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి దేవారం, లు ప్రసంగించగా, జిల్లా నాయకులు ఎస్ సురేష్, వి సత్తెమ్మ, జి కిషన్ కే రాజేశ్వర్, ఏం ముత్తెన్న ఈ ప్రకాష్, లతో పాటు డివిజన్ నాయకులు పి రమ, ఆర్ దామోదర్, వి సాయరెడ్డి, బి బాబన్న, బి కిషోర్, బి కిషన్, ఎం లింబాద్రి, ఆర్ పుష్పలత, ఎం నారగౌడ్ , ఇ రమేష్, జీ బాల్ రెడ్డి, ఎం గంగమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్‌లో శిక్షణ, ఉపాధి అవకాశాలు : జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్

- దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ

**ఖమ్మం, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు క్రిస్టియన్ మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షలలోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, కనీస విద్యార్హతగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను కలెక్టరేట్ రెండవ అంతస్థు, ఎస్-29లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా బల్లేపల్లిలో యూనియన్ బ్యాంక్ పైన గల విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో సమర్పించాలని తెలిపారు.దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ అని, అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ శిక్షణ, ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9704003002 మొబైల్ నంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాజీరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బాధితుల కుటుంబాలకు పరామర్శ





**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నిజామాబాద్ రూరల్ ఇన్‌ఛార్జ్ బాజీరెడ్డి జగన్ గురువారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించి, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు.ఈ పర్యటనలో భాగంగా చీమనపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన నాగపురం శంకర్ కుటుంబ సభ్యులను, అలాగే పందిమడుగు గ్రామంలో ఇటీవల పితృవియోగం చెందిన మలావత్ రాజేందర్ కుటుంబాన్ని ఆయన నేరుగా కలిశారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా బాజీరెడ్డి జగన్ మాట్లాడుతూ... బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఏ సమస్య వచ్చినా అధైర్యపడకూడదని, తాము పూర్తి భరోసగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో నాయకులు ఆకుల తిరుమల, మిషన్ రెడ్డి, చీమనపల్లి సర్పంచ్ శివారెడ్డి, మైలారం దయానంద్, భూక రాజులతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు





**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు గురువారం ఆకస్మికంగా సందర్శన చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, విభాగాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఈ సందర్శన నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ,పలు కీలక విభాగాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్ సిడి) క్లినిక్: రక్తపోటు (బిపి), మధుమేహం (షుగర్) తదితర దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ ప్రక్రియను, అందుబాటులో ఉన్న ఔషధాల నిల్వలను తనిఖీ చేశారు. ఏఆర్టీ (ఏఆర్ టి) సెంటర్: బాధితులకు అందుతున్న కౌన్సిలింగ్ విధానం, ఉచిత మందుల పంపిణీ రికార్డులను సమీక్షించారు. ఫిజియోథెరపీ సెంటర్: పక్షవాతం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులకు అందిస్తున్న పునరావాస సేవలపై ఆరా తీశారు. ఎంసిహెచ్ (ఎంసిహెచ్) బ్లాక్: గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిని, వారికి అందుతున్న పోషకాహారం, చికిత్సను పరిశీలించారు. పిఐసియు (పి.ఐ.సి.యు ) విభాగం: చిన్నారుల అత్యవసర చికిత్సా విభాగంలో వైద్య పరికరాల పనితీరును, సంరక్షణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్షయ (టిబి) ఆసుపత్రి విభాగం: టిబి నిర్ధారణ పరీక్షలు, రోగులకు క్రమం తప్పకుండా అందిస్తున్న ఉచిత మందుల ప్రక్రియను సమీక్షించారు. ఆరోగ్య మహిళా సెంటర్: మహిళల ప్రత్యేక ఆరోగ్య సమస్యల స్క్రీనింగ్ మరియు పరీక్షల తీరును పరిశీలించారు. క్వాలిటీ కేర్ (పాలియేటివ్ కేర్) సెంటర్: ఆసుపత్రిలో నాణ్యతా ప్రమాణాలు, దీర్ఘకాలిక బాధితుల సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. డ్యూటీ సమయాలను ఖచ్చితంగా పాటించాలని, ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసర మందుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణను ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్లో మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన యువత ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో పీఎస్ఆర్ ట్రస్ట్, రైట్ చాయిస్ అకాడమీ ల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబాల్లో కనిపించే ఆనందం, వారు చూపే కృతజ్ఞత వర్ణించలేనిదని పేర్కొన్నారు. గతంలో సెలెక్ట్ అయిన అభ్యర్థులతో కలిసి భోజనం చేసిన క్షణాలు తన జీవితంలో అత్యంత మధురమైన జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించిన తర్వాత, మీ వద్దకు సహాయం కోసం వచ్చే పేదలను, బాధితులను మనుషుల్లా గౌరవించి, ప్రేమ ఆప్యాయతలతో న్యాయం చేయాలన్నారు.కష్టపడకుండా ఏదీ రాదని, ఒకవేళ అయాచితంగా లభించినా అది శాశ్వతంగా నిలవదని మంత్రి అన్నారు. మన సొంత కష్టంతో సాధించిన విజయమే మనకు నిజమైన తృప్తిని, శాశ్వత స్థానాన్ని ఇస్తుందని తెలిపారు. అధికారాలు, పదవులు శాశ్వతం కావని, జీవితంలో పదవులు, డబ్బు ఎప్పుడూ ఒకేలా ఉండవని, జీవితం ఒడుదుడుకులతో కూడుకున్నదన్నారు. ఉచిత శిక్షణకు సుమారు 2,200 నుండి 2,300 మంది నమోదు చేసుకున్నారని, అందులో 1,500 మంది రోజూ క్రమం తప్పకుండా వచ్చే వారుంటారని, అభ్యర్థులందరికీ మంచి ఫ్యాకల్టీతో పాఠాలు, నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు.రాబోయే 60 రోజుల కాలాన్ని అభ్యర్థులు క్రమశిక్షణతో ఉపయోగించుకుని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆకాంక్షిస్తూ, అందరికీ ఆల్ ది బెస్ట్" అని మంత్రి ఆశీర్వదించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో అనుకున్న లక్ష్యాలను, పోటీ పరీక్షల్లో విజయం సాధించడంలో సబ్జెక్ట్ పరిజ్ఞానంతో పాటు సరైన మానసిక దృక్పథం అత్యంత కీలకమైనదని అన్నారు. విద్యార్థుల విజయంలో 90% పాత్ర వారి మైండ్‌సెట్‌పైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. సబ్జెక్టు నేర్పించడానికి నిపుణులు, పుస్తకాలు, టెస్ట్ సిరీస్‌లు అందుబాటులో ఉంటాయని, కానీ మనసులో గెలుపుపై నమ్మకం పెంచుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మనం అనుకున్న కల ను సాధించి గమ్యాన్ని చేరుకోవడానికి రెండు కీలక గుణాలు అవసరం. ఆత్మవిశ్వాసం, పట్టుదల అవసరమని అన్నారు. నాకు ఇంగ్లీష్ రాదు, తెలుగు మీడియంలో చదివాను, పేదరికంలో పుట్టాను వంటి ఆలోచనలను పక్కన పెట్టాలన్నారు. పుట్టుకతో ఎవరికీ ఏ విద్య రాదని, సమయం కేటాయించి నేర్చుకుంటే ఏదైనా సాధించవచ్చు అనే నమ్మకం మనపై మనకు ఉండాలని కలెక్టర్ తెలిపారు. చదువుకునే క్రమంలో నిద్రపోవడం, ఆర్థిక సమస్యలు, పరిసరాల ప్రభావాలు వంటి అనేక అడ్డంకులు వస్తాయన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనుకున్న లక్ష్యం పూర్తయ్యే వరకు ఆగకుండా ముందుకు సాగడమే నిజమైన పట్టుదల అని, ఈ రెండింటినీ అలవర్చుకొని ఉపాధ్యాయులు చెప్పే సలహాలను పాటిస్తూ, రాబోయే పరీక్షల్లో విద్యార్థులందరూ అద్భుత విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డీసీపీ రామానుజం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పొకబతిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఖమ్మం జిల్లా పేరు నిలపాలి

- **స్పోర్ట్స్ అధారటి తెలంగాణ ఆదేశాను సారం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుమతి తో**
- **ఖమ్మం జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి**
- **అల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ సెలక్షన్ సర్దార్ పటేల్ స్టేడియంలో ఎంపికలు**
- **8,9 వతేదిన హైదరాబాద్ లోజరిగే పోటిల్లో పాల్గొననున్న ఖమ్మం క్రికెట్ జట్టు**





**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** అల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ సెలక్షన్ క్రికెట్ నెట్ సర్దార్ వల్ల భాయ్ పటేల్ స్టేడియంలో ఎంపికలు జరిగాయి.ఈ నెల 8,9వ తేదిన హైదరాబాద్ లో జరిగే సివిల్ సర్వీస్ క్రికెట్ జట్టు ఎంపికలకు ఖమ్మం జిల్లా జట్టును గురువారం ఎంపిక చేశారు. ఖమ్మం జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ ఎంపికలను నిర్వహించారు. 19 విభాగలకు సంబందించిన ఎంపికలకు అన్ని ప్రభుత్వం ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి లో ఎన్నికైన వారు అన్ని రంగాల్లో సత్తా చాటి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయి లో ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు ప్రాఖ్యతలు సంపాదించాలని సూచించారు. క్రీడాల్లో తెలంగాణ రాష్టానికి చెందిన క్రీడాకారులకు మంచి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని, ఉద్యోగులు కూడా ఈ క్రీడాల్లో సత్తా చాటాలని అన్నారు. అథ్లెటిక్స్ బాస్కెట్బాల్, క్రికెట్ ఫుట్బాల్, కుస్తీ, బెస్ట్ ఫిజిక్, ఖో ఖో, యోగ క్రీడలలో పురుషులకు, చెస్ క్యారమ్స్ హాకీ, లాన్ టెన్నిస్ బ్యాట్మెంటన్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, పోటీలలో స్త్రీ పురుషులకు ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ కుమార్, కోచ్ లు గౌస్, సాంబ మూర్తి, కొండల్ రావు, హరీష్, పరి పూర్ణ చారీ, నాగరాజు, భవ్య, క్రికెట్ నుండి, మతీన్, ప్రేమ్ శ్రీనివాస్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సర్వేను సకాలంలో పూర్తి చేయాలి.

- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**






**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** భూముల రీ-సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేశ్‌కుమార్ అధికారులకు సూచించారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం ఐడీఓసీలో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.భూ సర్వే, సాదాబైనామా, రెవెన్యూ సదస్సులు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.సమావేశానికి హాజరైన లోకేశ్‌కుమార్, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి (రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) రాజీవ్‌గాంధీ హనుమంతును భద్రాద్రి కలెక్టర్ అంకిత్ సాదరంగా ఆహ్వానించి పూల మొక్కను అందజేశారు. ఖమ్మం కలెక్టర్ దివాకర్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహంలో విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు అందించాలి: ఎంఈఓ రాములు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** సిరికొండ మండల కేంద్రంలోని పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలకు చెందిన బాలికల వసతిగృహాన్ని మండల విద్యాశాఖ అధికారి రాములు గారు గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతిగృహంలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎంఈఓ రాములు గారు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి వసతి, భోజనం, చదువు, ఆరోగ్యం మరియు ఇతర సౌకర్యాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత,వంటకాల తయారీ విధానం,వంటగది పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.వసతిగృహం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని,పరిసర ప్రాంతాల్లో మొలకెత్తిన పిచ్చిమొక్కలను తొలగించి ఆరోగ్యకరమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన వసతి, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాములు,ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి,కేర్ టేకర్ ప్రశాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులుగా గంగుల నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావు



**బోనకల్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులుగా బోనకల్ మండలానికి చెందిన గంగుల నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావును నియమించారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వారికి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన గంగుల నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతకు వందకు వంద శాతం న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బోనకల్ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.ఒక సాధారణ కార్యకర్తగా పార్టీ కోసం పనిచేసిన వారికి కూడా సముచిత గుర్తింపు, బాధ్యతలు అప్పగించడం బీజేపీలో కార్యకర్తలకు ఉన్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన ఖమ్మం జిల్లా పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. నూతనంగా నియమితులైన గంగుల నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావుకు బోనకల్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## నందిపేట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా మహమ్మద్ అక్బర్‌కు



**నిజామాబాద్ , సెప్టెంబరు 3 , నేటి శుభోదయ :** నందిపేట్ మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నందిపేట్‌కు చెందిన మహమ్మద్ అక్బర్‌ను పార్టీ అధిష్టానం నియమించగా,నందిపేట్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దూడ వెంకటేష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగం,ఐలాపూర్ మాజీ సర్పంచ్ సుదర్శన్,సీనియర్ నాయకులు తమ్మల గంగాధర్,గుండప్ప శంకర్,దేవత లింగం,నసీర్,రఫీక్ తదితరులు పాల్గొన్నారు.ఈ నియామకంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,మండలంలోని మైనారిటీ వరాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.తనపై నమ్మకంతో పార్టీ పదవి కట్టబెట్టిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,డీసీసీ అధ్యక్షులు నాగేష్ రెడ్డి,ఆర్మూర్ ఇన్‌చార్జ్ వినయ్ కుమార్ రెడ్డిలకు అక్బర్ కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీ వర్గాల సంక్షేమానికి మరింత చురుగ్గా పనిచేస్తానని అక్బర్ తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో గుజిలితండా పాఠశాలకు బెంచీలు



**మ హ బూబాబాద్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** కురవి: విద్యార్థుల సౌక ర్యానికి పెద్దపీట వేస్తూ గుజిలితండా ప్రాథమిక పాఠశాలకు బెంచీలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ చొరవతో విద్యాశాఖ అధికారులు పాఠశాలకు ఐదు బెంచీలను సమకూర్చడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కురవి మండలం కొత్తూరు(సి) శివారు గుజిలితండాలోని ప్రాథమిక పాఠశాల గత సంవత్సరం ఎమ్మెల్యే చేతుల మీదుగా పునఃప్రారంభమైంది. పాఠశాల పునఃప్రారంభమైనప్పటి నుంచి విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలిశెట్టి వేణు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు★ . విద్యార్థుల సమస్యను సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా. మండల విద్యాశాఖ అధికారులకు పాఠశాలకు బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు . ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు తక్షణమే స్పందించి గుజిలితండా ప్రాథమిక పాఠశాలకు ఐదు బెంచీలను ఏర్పాటు చేశారు. బెంచీలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకునే అవకాశం కలిగింది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి . నరేష్ హర్షం వ్యక్తం చేస్తున్నారు . తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన మలిశెట్టి వేణుకు, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్‌కు.సర్పంచ్. ఉపసర్పంచ్ బాదావతు చిన్ని. పగడాల క్రిష్ణారెడ్డి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఇదే స్ఫూర్తితో మరిన్ని మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతన్నలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి : పగడాల సతీష్ రెడ్డి.



**పినపాక, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించి రైతులను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ మండల నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ నందు బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, ఎరువులు, విత్తనాల ధరలు రైతులపై తీవ్ర భారం మోపుతున్నాయని, రైతుబంధును రైతుభరోసాగా మార్చి నిర్వీర్యం చేశారని, రైతుభరోసా, రుణమాఫీ, వరి బోనస్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అట్టర్ ప్లాప్ అని, రానున్న ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 1000 రోజుల ప్రజా పాలన
### - అభివృద్ధి, సంక్షేమం, మార్పుకు నిదర్శనం.



**మహేశ్వరం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** డాక్టర్స్ కాలనీ డివిజన్ ఏఎస్ఆర్ గార్డెన్స్ లో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మరియు టీపీసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత 1000 రోజుల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు, రూ.500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు, ప్రభుత్వ ఉద్యోగాలు,ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు ఇలాంటివి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వానికి అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు జంగారెడ్డి,జనార్ధన్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూనిస్,డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణ,నాయకులు ఆసిఫ్ , అప్పారావు,అఫ్జల్,హబీబ్,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల బాకీ కార్డుల పంపిణీ



**బోనకల్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో "కాంగ్రెస్ 1000 రోజుల బాకీ కార్డులు" పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, వాటిలో అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, రైతు భరోసా, ప్రతి పంటకు రూ.500 బోనస్, రైతు కూలీలకు ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, కళ్యాణ లక్ష్మి –షాదీ ముబారక్ కింద తులం బంగారం, స్కూటీల వంటి హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిందని గుర్తు చేశారు."1000 రోజుల పాలన పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఇంకా అనేకం పెండింగ్‌లోనే ఉన్నాయి. హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రజలకు రావాల్సిన ప్రయోజనాలను వెంటనే అందించి, ఎన్నికల హామీలను అమలు చేయాలి" అని బానోత్ కొండ డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితిని గుర్తు చేసేందుకే బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజల ముందుంచి, వాటి అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ, వేమూరి ప్రసాదరావు, పర ప్రసాదరావు, కాకాని శ్రీనివాస్‌రావు, కేతినేని సత్యనారాయణ, గొల్లమందల రాజారావు, గుర్రాల చిట్టి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ రవి, ఇటుకల శ్రీనివాస్‌రావు, బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్‌రావు, కార్యదర్శి తెల్లూరి రమేష్, గంగుల పుల్లయ్య, యార్లగడ్డ వెంకటేశ్వర్లు, మల్లెల వేలాద్రి, అంతోటి ఆదినారాయణ, నారపోగు విజయ్, బదావత్ గంగు, బానోత్ మురళి, గుగులోతు శ్రీను, అంతోటి నాగకృష్ణ, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేసి, తెలంగాణ ప్రజలకు రావాల్సిన ప్రయోజనాలను వెంటనే అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## సర్వజ్ఞ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** సర్వజ్ఞ పాఠశాల ప్రాంగణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో, కన్నులపండువగా నిర్వహించబడ్డాయి. పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధల వేషధారణలో అలరించి, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర, డైరెక్టర్ కె నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ – "భగవద్గీతలో శ్రీకృష్ణుడు అందించిన సందేశం, జీవితంలో ధర్మాన్ని పాటించడం, కర్తవ్యాన్ని నిర్వహించడం నేటి విద్యార్థులకు ఎంతో మార్గదర్శకం. విద్యార్థులకు చదువుతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆధ్యాత్మిక విలువలపై అవగాహన కల్పించడమే మన పాఠశాల ముఖ్య ఉద్దేశం" అని తెలిపారు.పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ "చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో వేదికపై ప్రదర్శించిన నృత్యాలు, భజనలు, నాటికలు అలరించాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పండుగ వేడుకలు ఎంతో దోహదపడతాయి" అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన "ఉట్టి కొట్టే (దహీ హండీ)" కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రాంగణాన్ని కృష్ణమయం చేశారు. చివరిగా విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## పంటల నమోదు తప్పనిసరి.. రైతులు సహకరించాలి

- **డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి**



**పినపాక, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** పంటల నమోదు తప్పనిసరి.. రైతులు సహకరించాలి డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు సన్న ధాన్యం బోనస్ కోసం సెప్టెంబర్ 10లోగా సీడ్ సీల్స్ పోర్టల్ లో నమోదు చేయించుకోవాలి వానాకాలం 2026 పంటల నమోదు ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు సూచించారు. పినపాక మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. సర్వేలో భాగంగా రైతులు సాగు చేస్తున్న పంటలను సర్వే నంబర్ల వారీగా ఖచ్చితంగా నమోదు చేయాలని డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లకు సూచించారు. వరి, పత్తి, మిర్చి, ఆయిల్పామ్, కూరగాయలు, కంది తదితర పంటల వివరాలను నమోదు చేసేటప్పుడు పంట రకం, సాగు విస్తీర్ణం, సాగునీటి వనరు, పంట నాటిన తేదీ వంటి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. ఆదేవిధంగా సాగు చేస్తున్న పంటకు సంబంధించిన ఫొటోను కూడా తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదైన పంటల వివరాలను సంబంధిత కొనుగోలు ఏజెన్సీలకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందువల్ల రైతులందరూ వాలంటీర్లు, వ్యవసాయ శాఖ సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. సన్న ధాన్యం బోనస్కు కీలక సూచన తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన క్వింటాలుడు రూ.500 సన్న ధాన్యం బోషన్ పొందేందుకు నిర్దేశించిన ఏడు సన్న రకాల వరిని సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా పంట వివరాలను నమోదు చేయించుకోవాలని బాబురావు తెలిపారు. వరి విత్తనాలను కొనుగోలు చేసిన డీలర్ల వద్ద సీడ్ సెల్స్ పోర్టల్లో పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. పట్టా లేని నాన్ డిఎస్ రైతులు, అలాగే సొంత విత్తనాలతో వరి సాగు చేస్తున్న రైతులు తమ మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీ చివరి గడువు కావడంతో రైతులు ఆలస్యం చేయకుండా వెంటనే పంట నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. ఎరువుల దుకాణాల తనిఖీ పంటల నమోదు పరిశీలన అనంతరం బాబురావు, ముండల వ్యవసాయ అధికారి ఈ వెంకటేశ్వర్లుతో కలిసి ఈ బయ్యారం, పాత రెడ్డిపాలెం, జగ్గారం, టీ. కొత్తగూడెం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయడంతో పాటు కేంద్ర ఎరువుల యాప్లో ఎరువుల బుకింగ్ వివరాలను పరిశీలించారు. రైతులకు ఎరువుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అగ్రిస్టాక్ పోర్టల్ లో ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులను గుర్తించి త్వరితగతిన రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి, ఏఈవోలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ వెంకటేశ్వర్లు, ఏఈవోలు ఎం. నాగేశ్వరరావు. టీ. లలితకుమారి, డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లు పజ్జా రమేష్, కారం రమేష్, నితీష్, రైతులు వీరభద్రరాజు, వీరకృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంతన్ గౌరెల్లి గ్రామంలో కబ్జాకు గురవుతున్న స్మశాన వాటిక

- మాజీ ఎంపిటిసి తావు నాయక్
- మాజీ సర్పంచ్ విజయలక్ష్మి కిషన్
- తాసిల్దార్ అయ్యప్పకి స్మశానవాటికని రక్షించమని వినతి పత్రం



**ఇబ్రాహింపట్నం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలోని గురువారం మంతన్ గౌరెల్లి రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 104 లో 1-05 గుంటల స్మశాన వాటిక భూమిని సర్వే చేసి హద్దులు నాటి కబ్జా నుండి రక్షించాలని మంతన్ గౌడ్ సర్వే నెంబర్ 106 ప్రభుత్వ అసైన్డ్ భూమిని సర్వే చేసి హద్దులు నాటి ఆ భూములను రక్షించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది అనంతరం తాసిల్దార్ అయ్యప్పకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విజయలక్ష్మి కిషన్,మాజీ ఎంపీటీసీ కే తావు నాయక్ మాట్లాడుతూ మంతన్ గౌరెల్లి గ్రామంలో చాలామంది ఎస్సీ ,ఎస్టీ, బీసీ భూమి లేక చనిపోయిన తర్వాత బొంద పెట్టడానికి సెంటు భూమి లేక మంతన్ గౌరెల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 104 లో స్మశాన వాటిక కోసం దాదాపు 40 సంవత్సరాల క్రితం గ్రామ ప్రజలు భూస్వామి మీద పోరాటం చేసి సాధించుకున్న భూమిని గ్రామ సర్పంచ్ కోర్ర అరవింద్ సర్పంచ్ గెలిచిన తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీ అండ చూసుకొని ఆ స్మశాన వాటిక భూమిని అక్రమంగా కబ్జా చేసి ఫ్రీ కాస్ట్ వేసినారు అని అన్నారు. కాబట్టి గ్రామంలో పేద ప్రజలకు బొంద పెట్టడానికి స్థలం ఉండదని అన్నారు. స్మశాన వాటిక భూమిని అక్రమంగా కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేయడంతో తాసిల్దార్ సర్వేర్ ని సర్వే చేయడానికి పంపించారు కానీ సర్వేర్ తప్పుడు సర్వే చేసి తప్పుడు సర్వే రిపోర్ట్ ఇవ్వడం చాలా దుర్మార్గం అని అన్నారు. తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన సర్వేర్ ని అక్రమంగా కబ్జా చేస్తున్న సర్పంచ్ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మంతన్ గౌడ్ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 106 ప్రభుత్వ అసైన్డ్ భూమిలో అక్రమంగా కబ్జా చేసి ఇల్లు కట్టుకోవడం ఫ్రీ కాస్ట్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.తక్షణమే స్మశాన వాటిక భూమిని ప్రభుత్వ అసైన్మెంట్ భూమిని సర్వే చేసి హద్దులు నాటి రక్షించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య ,నాయకులు ఎస్ చందు నాయక్ , మాన్సింగ్, ర మేష్, నరసింహ,కుమార్,గణేష్,పాండు, హాజీ ఖాన్ ,గంపలి, రవి,ఈర్ల యాదగిరి, సోమయ్య ,భాస్కర్ ,గోపాల్, టాకా,గోపి,సోమయ్య,బుగ్గయ్య ,శివ, కుమార్,ధర్మ,వెంకటేష్,అంజద్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు సేవా చేయడమే సతీష్ రెడ్డి లక్ష్యం!

- యువనేత పగడాల సతీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు,రొట్టెల పంపిణీ



**పినపాక, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు,యువనేత పగడాల సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.సతీష్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ప్రత్యేకంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,రొట్టెలను పంపిణీ చేశారు.ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేస్తూ సేవా గుణాన్ని చాటుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గుడ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ...పగడాల సతీష్ రెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ,నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు.పినపాక మండలంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారని తెలిపారు.అంతేకాకుండా ఆయన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు నమ్మినబంటుగా నిలిచారని పేర్కొన్నారు.సతీష్ రెడ్డి నాయకత్వంలో పార్టీ కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం లభిస్తోందని, ఆయన సూచనలు, సహకారంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని వివరించారు.సతీష్ రెడి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.అనంతరం మండల పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలతో సతీష్ రెడ్డికి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య,బుడగం రాము,బైరిశెట్టి చిరంజీవి,వట్టం వెంకటేశ్వర్లు,యువజన విభాగం నాయకులు పోలెబోయిన దిలీప్, బ ందు స తీష్, రాము, సాంబ య్య, న రేష్, నారాయ ణ , స య్యద్ పాష,తోలెం రామారావు,పడిగ ఆశోక్,యువకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ భాషిత పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**వికారాబాద్, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు క్షత్రియ ఫంక్షన్ హాల్లో గురువారం భక్తి శ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ లహరి గోనె,29వ వార్డ్ కౌన్సిలర్ తిరుమల సుమన్ హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా శ్రీ కృష్ణుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.అనంతరం విద్యార్థులు శ్రీకృష్ణుడు,రాధ,గోపికల వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు.చిన్నారుల కృష్ణ,రాధా వేషాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు శ్రీ కృష్ణుని బాల్య ఘట్టాలను ప్రతిబింబించేలా ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు,భక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కృష్ణుడి లీలలను ప్రతిబింబించే విద్యార్థుల నృత్యాలు,పాటలు అందరినీ అలరించాయి.జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.విద్యార్థులు బృందాలుగా ఏర్పడి,ఆటపాటల మధ్య ఉట్టిని కొట్టేందుకు ప్రయత్నించారు.చిన్నారుల కేరింతలు,చప్పట్లతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.శ్రీ కృష్ణుడి బాల్యంలోని ఉట్టి కొట్టే ఘట్టాన్ని గుర్తుచేసేలా నిర్వహించిన ఈ కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ....ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మన భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయవచ్చని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి,సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు.అంతేకాకుండాక జన్మాష్టమి వంటి పండుగలను విద్యార్థులతో కలిసి నిర్వహించడం ద్వారా వారిలో సృజనాత్మకత,ఆత్మవిశ్వాసం,ఐక్యత,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్,డైరెక్టర్ కమల,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు, విద్యార్థులు, త ల్లిద ండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# సాయిబాబా ఆలయంలో వైభవంగా అన్నదానం

- భక్తులతో కిటకిటలాడిన దేవాలయ ప్రాంగణం





**శామీర్పేట , సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** విశామీర్పేట పరిధిలోని సాయిబాబా దేవాల య ంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సికింద్రాబాద్ బైబిల్హౌస్ ప్రాంతానికి చెందిన కే. ఆనంద్ రాజు, అర్పణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలిరావడంతో దేవాలయ ప్రాంగణం కిట కిట లాడింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మూర్తి ఆధ్వర్యంలో సాయిబాబాకు ప్రత్యేక అలంకరణ చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.అన్నదాన కార్యక్రమంలో కే. ఆనంద్ రాజు, అర్పణ దంపతులతో పాటు సికింద్రాబాద్ బైబిల్హౌస్కు చెందిన కృష్ణరాజు, అనుపమ, అపేక్ష, అనురాగ్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కుటుంబ సభ్యులను ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందించారు.

# ఉద్యోగ అభ్యర్థులకు 24 గంటల్లో సర్టిఫికెట్లు జారీ చేయాలి.

- భద్రాచలం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు సరెళ్ల వెంకటేష్ డిమాండ్.




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమైన కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలను ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి 24 గంటల్లో జారీ చేయాలని భద్రాచలం నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు సరెళ్ల వెంకటేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం 7,437 కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా, దరఖాస్తులకు సెప్టెంబర్ 9 చివరి తేదీగా నిర్ణయించింది. అయితే భద్రాచలం నియోజకవర్గంలోని వందలాది మంది యువత గత 15 రోజులుగా ధ్రువీకరణ పత్రాల కోసం ఎంఆర్ఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా జాప్యం జరుగుతోందని వెంకటేష్ పేర్కొన్నారు.వీఆర్వోలు, ఆర్ఐలు ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) పనుల్లో నిమగ్నమై ఉండటంతో సర్టిఫికెట్ల జారీ ఆలస్యమవుతోందని అధికారులు చెబుతున్నారని తెలిపారు. దీంతో దరఖాస్తు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ముఖ్యంగా గిరిజన, పేద విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు.ఎస్ఐఆర్ పనులు ఒకవైపు, విద్యార్థుల భవిష్యత్తు మరోవైపు అని పేర్కొన్న ఆయన, ఉద్యోగ అభ్యర్థుల సర్టిఫికెట్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి 24 గంటల్లో జారీ చేయాలని కోరారు. గడువులోగా సర్టిఫికెట్లు అందని అభ్యర్థుల కోసం దరఖాస్తు గడువు పొడిగించేలా టీఎస్ఎల్పీఆర్బీతో ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన సత్యవతి రాథోడ్



**మ హ బూబాబాద్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండల కేంద్రానికి చెందిన ఒకే కుటుంబంలోని తండ్రి మోటపోతుల వీరన్న , కుమారుడు మోటపోతుల రమేష్ ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నేడు చేరుకున్నారుఈ సందర్భంగా వీరన్న, రమేష్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సత్యవతి రాథోడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాద సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు● ఈ కార్యక్రమంలో కురవి మండల బిఆర్ఎస్ నాయకులు బోడ శ్రీను నాయక్, గూగులోత్ నెహ్రూ నాయక్, బాదే నాగన్న,కల్లెపు శ్రీను,సంగం భరత్, బోడ హనుమంతు, బోడ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు.

- **లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.**



**ఏన్కూర్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏన్కూరులోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కృష్ణాష్టమి పాఠశాలకు సెలవు దినం కావడంతో ముందస్తుగా నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో మురిపించి, పాఠశాల ప్రాంగణాన్ని పండుగ శోభతో నింపారు. పాఠశాలను అత్యంత సుందరంగా అలంకరించి ఉత్సవ వాతావరణాన్ని కల్పించారు. రంగు రంగుల అలంకరణల నడుమ చిన్నారులు కృష్ణుడి వేషధారణలో సందడి చేయడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పోతినేని భూమేశ్వరరావు, కరస్పాండెంట్ వెంకట సాయి, ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారులను అభినందించారు.

# ఉషోదయ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు .



**ఏన్కూర్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :**

ఏన్కూర్ మండల కేంద్రంలోని ఉషోదయ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నాలుగో తారీఖు కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలకు సెలవు దినం కావడంతో ముందు రోజు గానే చిన్నారులంతా కృష్ణుడు గోపికల వేషధారణలో పాఠశాలలకు వచ్చి అలరింపజేశారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులు చిన్నారులతో కలిసి తొలుత పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.గోపిక కృష్ణుడు వేషధారణలో వచ్చిన చిన్నారులంతా పాటలు పాడుతూ డాన్స్ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు చేసిన ఆటపాట కార్యక్రమానికి పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మంత్రముగ్ధులయ్యారు. అనంతరం సాయంత్రం సమయంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులంతా ఉల్లాసంగా పాల్గొన్నారు. ఉట్టిగొట్టే కార్యక్రమంలో గెలిసిన విద్యార్థినికి ప్రైజ్ మనీ అందజేశారు. కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలలో చిన్నారులు చేసిన కార్యక్రమంతో రోజంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కడియాల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కె వెంకటేశ్వరరావు, ఏవో నరసింహారావు తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- **22-ఏ నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపునకు కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి**



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో పూర్తిగా విఫలమైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తగిన చొరవ చూపడం లేదని విమర్శించారు. 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యకు పరిష్కారం చూపేందుకు ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.మల్కాజిగిరి నియోజకవర్గంలోని 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల నివాసితులు, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్‌లోని ఎండోమెంట్ భూముల్లో నివసిస్తున్న కుటుంబాలు, మల్లికార్జుననగర్ యూఎల్‌సీ పరిధిలోని నివాసితులతో గురువారం మల్లికార్జుననగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గ్రౌండ్‌లో సమావేశం నిర్వహించారు. గౌతమ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జుననగర్‌లోని యూఎల్‌సీ సమస్యను 118 జీవో ప్రకారం పరిష్కరించేందుకు త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు. జయగిరి లక్ష్మీనరసింహ స్వామి నగర్‌లోని ఆలయ ఎండోమెంట్ భూముల్లో నివసిస్తున్న కుటుంబాలకు సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గౌతమ్‌నగర్ లెవల్ క్రాసింగ్ వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని 22-ఏ నిషేధిత జాబితా సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామని, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, న్యాయపరమైన పరిష్కారం లభించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి..

- **రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు...**




**పినపాక, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :**

మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శ్రీకృష్ణాష్టమి పర్వదినం యొక్క పవిత్రత, శ్రీకృష్ణుడి జీవిత విశేషాలను తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణల్లో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో చిన్నారుల సందడి పాఠశాల ప్రాంగణాన్ని భక్తి భావంతో నింపింది. అనంతరం విద్యార్థులతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ దొడ్డ రమేష్ మాట్లాడుతూ.. పండుగల ద్వారా పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిచయం చేయడం ఎంతో అవసరమన్నారు. శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మం పట్ల ఆయన చూపిన మార్గం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.విద్యార్థుల ఉత్సాహం, చిన్నారుల కృష్ణుడి వేషధారణలు, ఉట్టి కొట్టే కార్యక్రమంతో పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు కన్నులపండువగా సాగాయి.

# మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించాలి

- **అలియాబాద్ మున్సిపాలిటీ ప్రజలతో అదనపు కలెక్టర్‌కు వినతి : ఎన్.హైమా రెడ్డి**




**శామీర్ పేట , సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఎన్.హైమా రెడ్డి కోరారు. ఈ మేరకు అలియాబాద్ మున్సిపాలిటీకి చెందిన ప్రజలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్‌ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా హైమా రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా తమ సంఘం పనిచేస్తోందని తెలిపారు.'మీ సమస్య-మా పరిష్కారం' కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై) పథకాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు హైమా రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మహిళా శక్తి మై వాయిస్ సంఘం ట్రెజరర్ రమేష్ అంబటి, బీజేపీ నాయకులు ఆంజనేయులు ముదిరాజ్, ఆర్తి, లతతో పాటు అలియాబాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలన : కాంగ్రెస్ సంబరాలు.



**ఏన్కూర్, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఏర్పడి 1000 రోజులైనా సందర్భంగా ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చిరునామా అని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని కాంగ్రెస్ పాలన వెయ్యి రోజు లు విజయవంతంగా పాలన సాగించింద ని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ వస్తుందని, కాంగ్రెస్ పార్టీ మాట మీద నిలబడే పార్టీ అని అందుకు అనుగుణంగానే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుందని, తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్ని రంగాల లో జరుగుతుందని తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధితో ఉరకలు వేస్తుందని అన్ని వర్గాల ప్రజ లు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, భూక్య లాలూ నాయక్, రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర్ సురేష్ నాయక్, రాజలింగాల సర్పంచ్ నవీన్, సర్పంచ్ లక్ష్మ, వాసిరెడ్డి సత్యనారాయణ, చందమామ నరసింహారావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# బైతి శ్రీధర్‌కు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు

**శంషాబాద్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన బైతి శ్రీధర్ గురువారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను ఎంపీ అభినందించి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓబీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఓబీసీల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం కోసం నిరంతరం ప్రజల్లో ఉండాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ఓబీసీ వర్గాలకు పార్టీ మరింత చేరువయ్యేలా కృషి చేయాలని కోరారు.

**బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా: బైతి శ్రీధర్**



తనపై నమ్మకం ఉంచి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి బైతి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. నాయకత్వం అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కలుషిత నీటి సరఫరాపై చర్యలు తీసుకోవాలి

**నేరేడ్ మెట్,సెప్టెంబరు 3, నేటి శుభోదయ :**
వినాయక్‌నగర్ డివిజన్‌లో రెండు నెలలుగా మట్టితో కూడిన నీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోరుతూ హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ జనరల్ మేనేజర్‌కు గురువారం లేఖ అందజేశారు. సమస్య తీవ్రతను వివరించేందుకు మట్టితో జామ్ అయిన వాటర్ ఫిల్టర్లను అధికారులకు చూపించారు.కలుషిత నీటి కారణంగా ముఖ్యంగా పేద కుటుంబాలు తాగునీటిని బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని, ఇళ్లలోని వాటర్ ఫిల్టర్లు మట్టితో పాడవడంతో వాటి మార్పునకు సుమారు రూ.2 వేల వరకు ఖర్చవుతోందని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరారు. 2025 నవంబరు 25న జరిగిన 12వ ఆర్డినరీ సమావేశంలో రూ.2 కోట్ల పనులకు ఆమోదం లభించగా, అందులో రూ.40 లక్షల విలువైన పనులను హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ పరిధిలో చేపట్టేం



దుకు ప్రతిపాదనలు సమర్పించినా ఇప్పటివరకు ప్రారంభం కాలేదన్నారు. దినకర్‌నగర్, వాజ్‌పేయినగర్ ప్రాంతాల్లోని ప్రతిపాదిత పనులను కూడా త్వరితగతిన చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఉపేందర్, నర్సింగ్‌రావు, శివ, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నివాసం ఒకచోట.. ఓటు మరోచోట!

- **ఓటర్ జాబితాలో తప్పుల తడక.. బూత్ పరిధులపై బీజేపీ ఆందోళన**
- **సొంత ఇల్లు ఒకచోట, ఓటు మరోచోట**
- **గత 20 ఏళ్లుగా కొనసాగుతున్న తప్పిదాలకు ఇప్పటికైనా చెక్ పెట్టాలి**
- **భర్తకు 1వ వార్డులో ఓటు, భార్యకు 10 వ వార్డులో ఓటు**
- **ఒకే కుటుంబం, ఒకే బూత్ లో ఓటు ఉండాలి**
- **118 డివిజన్ లో నివాసం, 119 డివిజన్ లో ఓటు**
- **పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తగ్గడానికి ఇది ఒక కారణం**



**శంషాబాద్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :**
ఓటరు ఏ బూత్ పరిధిలో నివాసం ఉంటున్నాడో అదే బూత్‌లో ఓటు హక్కు కల్పించాలని బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శంషాబాద్ పట్టణంలోని ఓటర్ జాబితాలో గతంలో ఉన్న తప్పిదాలు సరిదిద్దకుండా తాజాగా విడుదల చేసిన జాబితాలోనూ అదే సమస్యలు పునరావృతమవుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కేవలం మరణించిన వారిని ఓటర్ లిస్ట్ లో నుంచి తొలగించి, కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి స్థానం కల్పిస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లక్ష్యం క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలను సరిచేయడమే అయినప్పటికీ, శంషాబాద్‌లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన ఓటర్ జాబితాను పరిశీలిస్తే, ఒకే బూత్ పరిధిలో ఉండాల్సిన ఓటర్లను పలు బూత్ లకు విభజించిన పరిస్థితి, గతంలో ఒకటవ బూత్ లోని ఓటరుకు వివాహం జరిగితే భార్యకు పదో వార్డులో ఓటు హక్కు కల్పించేవారు. గతంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 25 పోలింగ్ బూత్ లుగా వర్గీకరణ జరిగిన సందర్భంలోనూ వేరు వేరు చోట ఓటు హక్కు ఉండేది, నివాసం ఒక వార్డులో ఉండగా, ఓటు మరో వార్డులో ఉండే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఉదాహరణకు ఒకటో వార్డులో నివాసం ఉంటున్న వ్యక్తికి 25వ వార్డులో ఓటు హక్కు ఉండటం, 118 డివిజన్‌లో నివసిస్తున్న వ్యక్తికి 119లో ఓటు ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని అన్నారు. నివాసం ఒకచోట.. ఓటు మరోచోట అనే పరిస్థితి కొనసాగితే ఓటర్లు తమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకోవడం, పోలింగ్ కేంద్రానికి చేరుకోవడం కష్టమవుతుందని మహిపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలు దూరంగా ఉండటంతో చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు. దీనివల్ల పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తగ్గడానికి కూడా ఇది ఒక కారణంగా మారుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ జనాభా కారణంగా ఓటర్లను సులభంగా గుర్తించి వారు నివసించే వార్డులోనే ఓటును సరిచేసే అవకాశం ఉంటుందని, అయితే శంషాబాద్ వంటి పెద్ద పట్టణాల్లో ఈ సమస్యను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ తప్పిదాలను ఇప్పటికైనా సరిచేయకపోతే భవిష్యత్తులో మరోసారి సరిచేసుకునే అవకాశం రావడానికి చాలా కాలం పట్టే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీఎల్‌ఓలు, ప్రజాప్రతినిధులు, ఎన్నికల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రతి ఓటరుకు అతను నివసిస్తున్న డివిజన్, వార్డు, బూత్ పరిధిలోనే ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఓటరు నివాసం ఉన్న ప్రాంతానికే పోలింగ్ బూత్ కేటాయించి, అదే ప్రాంతంలో ఓటు హక్కు కల్పిస్తే ఓటర్లు సులభంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు 100 శాతం పోలింగ్‌కు అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు ఓటర్ జాబితాను సమగ్రంగా పరిశీలించి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌ఓలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన చేపట్టాలని బీజేపీ తరఫున ఆయన కోరుతున్నారు.

# 45 రోజులుగా నీటి లీకేజీ..

- **30–35 ఇళ్లకు సక్రమంగా నీటి సరఫరా లేదు: కే. సురేందర్**





**శంషాబాద్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** శంషాబాద్ జీహెచ్‌ఎంసీ పరిధిలోని తొండపల్లి ఇందిరమ్మ కాలనీ 118వ వార్డులో ప్రధాన నీటి పైపులైన్ లీకేజీతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 45 రోజులుగా పైపులైన్‌లోని టీ జాయింట్ దెబ్బతినడంతో పెద్దఎత్తున నీరు వృథాగా పోతుండగా, సుమారు 30 నుంచి 35 ఇళ్లకు సక్రమంగా నీటి సరఫరా అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడంతో పాటు, లీకేజీకి సంబంధించిన వీడియో, లొకేషన్ వివరాలను సైతం అందించినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. దీంతో ఒకవైపు విలువైన నీరు వృథా అవుతుండగా, మరోవైపు ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దెబ్బతిన్న టీ జాయింట్‌ను వెంటనే మరమ్మతు చేస్తే లీకేజీని అరికట్టి, ప్రభావిత కుటుంబాలకు నీటి సరఫరాను పునరుద్ధరించవచ్చని జీహెచ్‌ఎంసీ బీజేపీ జనరల్ సెక్రటరీ కే. సురేందర్ తెలిపారు. 45 రోజులుగా సమస్య కొనసాగుతున్నా అధికారులు స్పందించకపోవడం సరికాదని, తక్షణమే సిబ్బందిని పంపించి మరమ్మతులు చేపట్టి 30–35 కుటుంబాలకు నీటి సరఫరా పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నాచారంలో ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం

- **భక్తిశ్రద్ధలతో 108 పార్థివలింగాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు**



**నాచారం, సెప్టెంబరు 3, నేటి శుభోదయ :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో నాచారంలోని పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో కోటి పార్థివ లింగార్చన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉమారాణి, లలితా సహస్రనామ పారాయణ భజన మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముందుగా దీపారాధన, కలశస్థాపన, గణపతి, గౌరీ పూజ, నవగ్రహ ఆరాధన నిర్వహించారు. అనంతరం భక్తులు పుట్టమన్నుతో 108 పార్థివలింగాలను తయారు చేసి పంచామృత, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భస్మార్చన, పుష్పార్చన, బిల్వార్చనతో పాటు ధూప, దీప, నైవేద్యాలతో శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రోచ్చారణలు, భజనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు, శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ మాట్లాడుతూ బాసర క్షేత్రంలోని ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయ ఈశాన్య భాగంలో కోటి పార్థివ లింగ స్తూపాన్ని నిర్మించామని తెలిపారు. భక్తులు పార్థివలింగాలను తయారు చేసి పూజలు నిర్వహించిన అనంతరం వాటిని స్తూపంలో నిక్షిప్తం చేసే అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న మహిళా బృందాలు 9948332032 నంబరులో సంప్రదిస్తే పుట్టమన్నును ఉచితంగా అందజేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించేలా సహకరిస్తామని చెప్పారు.భజన మండలి కార్యనిర్వాహకురాలు ఉమారాణి మాట్లాడుతూ పార్థివలింగార్చన చేయడం, చేయించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ నెల 20న బాసర క్షేత్రంలో జరిగే మాసోత్సవంలో ప్రత్యేక పూజలు, హోమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు శర్మ, భజన మండలి సభ్యులు, నిర్వాహకులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5,6,12,13 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు



**నిజామాబాద్, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 5,6,12,13 తేదీలలో జిల్లాలోని అన్ని నియోజకవరాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు కారర్యక్రమం (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.మొదటి విడతగా 5,6 తేదీలలో,రెండవ విడతగా 12,13వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కొనసాగుతుందన్నారు.ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (BLO) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు.ఓటర్లకు అవసరమైన ఫారం–6,ఫారం–7,ఫారం–8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం–6 ద్వారా,ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం–7 ద్వారా,ఓటరు వివరాల్లో మార్పులు,సవరణలు,చిరునామా మార్పు వంటి వాటికి ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని,ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు,అవసరమైన సవరణలు,మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# కూకట్‌పల్లిలో కార్యకర్తల గళం.. పార్టీ బలోపేతానికి కీలక సూచనలు!

- **ఎస్ఐఆర్-2 సమావేశంలో ఎన్నో ఏళ్లగా పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు కల్పించాలని డిమాండ్**



**కూకట్పల్లి, సెప్టెంబర్ 03,నేటి శుభోదయ :** కూకట్‌పల్లి డివిజన్ 249లో నిర్వహించిన ఎస్ఐఆర్–2 సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, గత కార్యక్రమాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్ద అనిల్ కిషోర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్–1, ఎస్ఐఆర్–2 కార్యక్రమాల సందర్భంగా చోటుచేసుకున్న పలు అంశాలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తల సేవలను గుర్తించి, వారికి సముచిత గౌరవం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.కార్యకర్తల అభిప్రాయాలపై కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ స్పందిస్తూ.. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలకు అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నాయకత్వం నుంచి తగిన సూచనలు అందిన మేరకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కృషికి తగిన గుర్తింపు, గౌరవం లభించాల్సిందేననే అభిప్రాయం సమావేశంలో బలంగా వినిపించింది. డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మేకల రమేష్, సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు, గొట్టి ముక్కల దేశాలు, మిత్రమండలి సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

- **అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు : రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి**



**మేడ్చల్ కలెక్టరేట్ , సెప్టెంబరు 3, నేటి శుభోదయ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్–2026)లో భాగంగా నోటీసుల హియరింగ్, పరిష్కార ప్రక్రియను వేగవంతంగా, నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గురువారం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరితో కలిసి ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరిచిన గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.అనంతరం కీసర మండలం నర్సంపల్లి, మేడ్చల్ మండలం మునీరాబాద్, దుండిగల్ మండలం దొమ్మరపోచంపల్లి ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్ల గుర్తింపు, ఎన్నికల సంఘం నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను స్వయంగా పరిశీలించారు.మ్యాపింగ్ జరగని ఓటర్లు, ఓటరు కార్డుల్లో నమోదైన వ్యత్యాసాలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్ల హియరింగ్‌లో సమర్పించే ఆధారాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, ధ్రువీకరణ అనంతరమే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సుదర్శన్‌రెడ్డి సూచించారు. హియరింగ్, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రక్రియలను నిరంతరం సమీక్షిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓలు వెంకట్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, ఏఈఆర్ఓలు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** నగరంలోని స్థానిక శ్రీనివాస్ నగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆధ్యాత్మిక వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం ఆదర్శనీయమని ఆయన బోధనలు స్ఫూర్తిదాయకమని, ఆయన సిద్ధాంతాలు నేటికీ ఆచరణీయమని చిన్నారులకు సూచించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు మరియు నైతిక విలువలను నేటి తరానికి తెలియచెప్పేలా ఇటువంటి పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ మరియు రాధా గోపికల వేషధారణలతో అలరించారు. స్కూల్ ఆవరణమంతా శ్రీకృష్ణుడి లీలలను తలపించేలా శోభాయమానంగా మారింది. శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు చేసిన అల్లరి ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అలరించింది. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టి అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్. మురళీ మోహన్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జీవన శైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు,చికిత్స పెంచండి



**నిజామాబాద్, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జీవన శైలి వ్యాధులపై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని,సమీక్షను నిర్వహించడానికి డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ అబ్దుల్ వాసి ముఖ్యఅతిథిగా విచ్చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అబ్దుల్ వాసి మాట్లాడుతూ..జీవనశైలి వ్యాధులు ముఖ్యంగా హైపర్ టెన్షన్,మధుమేహం,క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉపకేంద్రాల వారిగా గ్రామాల వారీగా ప్రతి ఒక్క ఆశ ప్రతిరోజు పది మంది 30 సంవత్సరాల పైబడిన వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లయితే జిల్లావ్యాప్తంగా పెండింగ్ స్క్రీనింగ్ ఈ నెల చివరి వరకు పూర్తి చేయవచ్చన్నారు.30 సంవత్సరాల పైబడిన వారిలో 26% గుండెజబ్బుల కోసం 13 శాతం మధుమేహం వ్యాధిగ్రస్తులు ఉంటారని,మొత్తం పాపులేషన్ లో 56% 36 సంవత్సరాల పైబడిన వారు ఉంటారని వారికి నిర్ధారణ పరీక్షలు పూర్తిచేసి చికిత్స ప్రారంభించాలన్నారు.అదేవిధంగా ఈపాటికే ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న పాజిటివ్ కేసులు అన్నింటిని ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.ABHA కార్డుల కొరకు ఇంకా నమోదు చేయని వారు 100% పూర్తి చేయాలన్నారు.ఆరోగ్య ఉపకేంద్ర స్థాయిలో ప్రతినెల 5వ తేదీ లోపు నమోదు చేయాలన్నారు.ఇంకా హైపర్ టెన్షన్,డయాబెటిస్ ట్రీట్మెంట్ ప్రోటోకాల్ పై వివిధ పిఎచ్సిల వైద్యాధికారులకు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ....జీవన శైలి వ్యాధులతో పాటు మిగతా జాతి ఆరోగ్య కార్యక్రమాలను ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సేవలు,క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలను విస్తృతంగా నిర్వహిస్తూ నూతన కేసులకు చికిత్స అందించాలని,వివిధ శాఖల సమన్వయంతో,మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్ సహకారంతో టీబీ ఏంబీఏ కార్యక్రమాన్ని ప్రతి పీహెచ్సీ స్థాయిలో పోషణ కిట్లను క్షయ వ్యాధి గ్రాస్తులకు అందించడం,పోషకాహారం కోసం క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా ఇచ్చే వెయ్యి రూపాయలను అందించే డిబిటీ ని 100% పూర్తి చేయాలన్నారు.ఈ ఆరోగ్యాన్ని పకడ్బందీగా నిర్వహించాలని,ఈ ఔషధీలో అవసరమైన,పంపిణీ చేసిన ఔషధాలను నమోదు చేయాలని అన్నారు.వ్యాధి నిధులకు టీకాలను ప్రతి పీహెచ్సీలో నిర్వహించే 100% పూర్తి చేయాలని,హెచ్పివి వ్యాక్సినేషన్ ను అర్హులైన 14 సంవత్సరాల బాలికలు అందరికీ అందజేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ అశోక్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సికందర్ నాయక్,పిఓ ఎన్సిడి డాక్టర్ వెంకన్న,డాక్టర్ నవ్య,ఎన్సిడి కోఆర్డినేటర్ వెంకటేష్,డిహెచ్ఈ ఘనపూర్ వెంకటేశ్వర్లు,డిడిఎం నారాయణ,డిపిఓ విశాల,వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# పాలిక్లినిక్ ఏర్పాట్లను పరిశీలించిన డీఎంహెచ్‌ఓ

- శాపూర్‌నగర్ యూపీహెచ్‌సీలో వైద్య సేవలపై సమీక్ష



**మేడ్చల్ కలెక్టరేట్ , సెప్టెంబరు 3, నేటి శుభోదయ :** పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను దశలవారీగా పాలి క్లినిక్‌లుగా అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధి కారి డా. కె. ఆనంద్ తెలిపారు. ఈ మేరకు గురువారం శాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి పాలిక్లినిక్ ఏర్పాట్ల పురోగతిని పరిశీలించారు.పాలిక్లినిక్‌లో వారంలోని నిర్ణీత రోజుల్లో వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులతో ఓపీ సేవలు అందించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక జనాభా, వైద్య అవసరాలను పరిగణన లోకి తీసుకుని ప్రత్యేక వైద్య సేవలు, సేవల వేళలు, అవసరమై నప్పుడు ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫరల్ విధానాన్ని పకడ్బం దీగా అమలు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులు, మరమ్మతులు, పునరుద్ధరణ పనులను త్వరగా పూర్తి చేసి రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడా లన్నారు.రాష్ట్ర కార్యాలయ మార్గదర్శకాల ప్రకారం పాలిక్లినిక్ యూనిఫాం బ్రాండింగ్, కలర్ కోడింగ్‌ను అమలు చేయాలని, అవసరమైన వైద్య పరికరాలు, ఫర్నిచర్‌ను సమకూర్చి అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం టీబీ కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. టీబీ రోగులకు నిక్షయ్ పోషణ్ యోజన కింద ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, బ్యాంకు ఖాతా, ఆధార్ వివరాల సేకరణ, ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. హెచ్‌ఐవీ కేసుల నిర్వహణపైనా సమీక్షించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీని పరామర్శించి అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# గిరిగేట్‌పల్లిలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

- ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి



**వికారాబాద్, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** వికారాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నంబర్ 10 గిరిగేట్‌పల్లిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టి జె ఎమ్ యూ గౌరవ అధ్యక్షుడు అర సుధాకర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇంటి లబ్ధిదారులను శాలువాతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అర్ద సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమన్నారు. గిరిగేట్‌పల్లిలో లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యానాయక్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవం



**మన్సూరాబాద్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి విజయ వంతంగా 1000 రోజుల ప్రజా పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా,మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్, ఎల్బీ నగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కో–డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవం సందర్భంగా, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపుని చ్చారు.పోచబోయిన సురేష్ యాదవ్,మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

# చింతకుంటపల్లిలో భూ సర్వే ప్రారంభం.. హద్దుల స్పష్టతకు చర్యలు



**కేశంపేట, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** కేశంపేట మండలం లోని చింతకుంట పల్లి గ్రామంలో భూ సర్వే కార్యక్రమం ప్రార ంభ మైంది. గ్రామంలోని భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూ వివరాలను ఆధునిక సాంకేతికతతో నమోదు చేసేందుకు అధికారులు సర్వే చేపట్టారు.సర్వేలో భాగంగా సర్వేయర్లు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో భూముల హద్దులను పరిశీలిస్తూ, రైతులు, భూ యజమానుల నుంచి అవసరమైన వివరాలు సేకరి స్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలో ఉన్న పరి స్థితులతో సరిపోల్చి, అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టనున్నారు. ఈ సర్వే పూర్తయితే భూములకు సంబంధించిన వివరాల్లో మరింత స్పష్టత ఏర్పడే అవకాశం ఉంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. భూ సర్వే ద్వారా భూముల హద్దులు స్పష్టంగా గుర్తించడంతో భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గే అవకాశం ఉందన్నారు. గ్రామ ప్రజలు, రైతులు సర్వే అధికారులకు సహకరించి తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్, ఇతర పత్రాలు, సరైన వివరాలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్, వార్డు సభ్యులు బైకని మల్లేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు రగుమా రెడ్డి, అనేమోని జంగయ్య యాదవ్, నాయకులు పారేష్ యాదవ్, నరేష్, నవీన్, శేఖర్, రాఘ వేందర్, శివ, రైతులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బైక్ ర్యాలీ



**శామీర్ పేట , సెప్టెంబర్ 3 , నేటి శుభోదయ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను పూర్తిచే సుకున్న సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీలో గురువారం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.అలి యాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, కౌన్సిలర్లు ముద్దం సుధాకర్‌రెడ్డి, జశ్వంత్‌రెడ్డి, డైరెక్టర్లు తుంకి బిక్షపతి, బొమ్మక్ శ్రీనివాస్, నాయకులు భూమిరెడ్డి నవీన్‌రెడ్డి, సరసం అశోక్‌రెడ్డి, యంజాల సుజాతరెడ్డి, బండారి బాబు, కోడూరి దినేష్, గుర్కలా సాయికృష్ణ యాదవ్, నేమురి రాంప్రసాద్ గౌడ్, ముద్దం రాఘవరెడ్డి, సంగనామైనా కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు తంటం రాము, పప్పుల వేణుగోపాల్‌రెడ్డి, ముద్దం వీరారెడ్డి, ధర్మారెడ్డి, గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, కొమ్ము వినోద్, వీరన్నగారి భూపాల్, సాయి, చిలుగురి మల్లేష్, తుంకి స్వామి, వల్లపు మహేష్, గంగిరెడ్డితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# నిషేధిత జాబితా నుండి ప్రజల ఆస్తులను తొలగించాలి: సీతారాం ధూళిపాళ




**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** 22–ఎ నిషేధిత జాబితాలో కక్షపూరితంగా భూములను చేర్చిన ప్రభుత్వం వెంటనే స్పందించి జాబితాను సవరించాలని మణికొండ బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారాం ధూళిపాళ డిమాండ్ చేశారు. గురువారం మణికొండ పార్టీ ఆఫీస్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మణికొండ, నెక్నాంపూర్ లోని మెజారిటీ ప్రజల ఆస్తులు దాదాపు 1500 ఎకరాలను 22–ఎ నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు. ప్రజల ఆస్తి హక్కులకు భంగం కలిగిస్తూ రిజిస్ట్రేషన్లు కాకుండా సమస్యను జటిలం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిషేధిత జాబితాకు వ్యతిరేకంగా నిరసన చేప ట్టామని తెలిపారు. అంతేకాకుండా జలమండలి డిజిఎం ను కూడా కలిసి స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. తాగునీటి సమస్యలపై చర్చించామన్నారు. ఐదు సంవత్సరాల క్రితం వాడిన నీటి వాడకాన్ని కూడా ప్రస్తుత బిల్లులలో పాత బకాయిలుగా చూపిస్తూ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి చెంత భక్తి పారవశ్యం.. ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శంకర్



**కేశంపేట, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** కేశంపేట మండలం వేములనర్వ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గురువారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకు న్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,,పో చమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాం క్షించారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బోనాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లెముని సువర్ణ చిన్న నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ కాట్రావత్ రమేష్, మాజీ సర్పంచ్ మంజుల మల్లేష్, చిర్ర శీను, ఆనంద్ రెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య లీలలతో కళకళలాడిన త్రివేణి

- **శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహణర్**

**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని త్రివేణి టాలెంట్ స్కూల్స్, ఖమ్మం శాఖలో ముందస్తు వేడుకలను భక్తిశ్రద్ధలు, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, శ్రీకృష్ణుడి బోధనల పట్ల అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధమ్మ, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారుల మురళీధర రూపాలు, నృత్య ప్రదర్శనలు, కృష్ణుడి లీలలను ప్రతిబింబించే కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు భక్తి గీతాలు, కృష్ణుని నామస్మరణతో వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొని కృష్ణుడి బాల్య లీలలను గుర్తుచేశారు. పాఠశాల ప్రాంగణం చిన్నారుల కృష్ణవేషాలతో, రంగురంగుల అలంకరణలతో సందడిగా మారింది.డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ పండుగల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను పరిచయం చేయడం ఎంతో ముఖ్యమని అన్నారు. శ్రీకృష్ణుడి జీవితం నుంచి ధైర్యం, ధర్మం, కర్తవ్యనిష్ఠ వంటి సుగుణాలను విద్యార్థులు అలవరచుకోవాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి చిన్నారుల్లో ఆనందాన్ని నింపే పండుగ మాత్రమే కాకుండా, ధర్మం, సత్యం, ప్రేమ, స్నేహం వంటి విలువలను తెలియజేసే పర్వదినమని అన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుడి బోధనలను స్ఫూర్తిగా తీసుకుని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ,వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్,






ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు భక్తి, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా కొనసాగాయి.

## ధర్పల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై మీడియా సమావేశం

**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నాయకులు వివరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, మండల అధ్యక్షులు గాదె నరేష్, ఉపాధ్యక్షులు వినయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మంగిత్యా నాయక్, కాలూరి రాజ్ పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని నాయకులు తెలిపారు. ధర్పల్లి మండలంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీలు, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే ఈ మీడియా సమావేశం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్రంలో పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపట్టడాన్ని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి అసెంబ్లీలో మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెలిమెల శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బోదునంపల్లిలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

**కేశంపేట, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** కేశంపేట మండల పరిధిలోని బోదునంపల్లి గ్రామంలో బోనాల పండుగను గ్రామస్తులు గురువారం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పోచమ్మ, మైసమ్మ తదితర అమ్మవార్ల ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవార్లకు బోనం, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తుల సందడితో వీధులు కళకళలాడాయి. డప్పు వాయిద్యాలు, భక్తి గీతాలతో ఉత్సవం ఉత్సాహంగా సాగింది. గ్రామస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎగిరే నాగేశ్వర్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామస్తులు సమన్వయంతో పండుగను ప్రశాంతంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో భక్తి, ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.



## కవిత లో సీక్రెట్ సోల్జర్ ప్రమోషన్ కార్యక్రమం

**ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో గురువారం సీక్రెట్ సోల్జర్ చిత్ర ప్రమోషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన పాత్రధారులు నిహల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ పాల్గొన్నారు. సినిమా ప్రమోషన్ లో భాగంగా విద్యార్థులతో కలిసి నటులు డాన్సులు చేశారు వారిని అలరింప చేశారు. డ్యాన్సులలో కళాశాల విద్యార్థులను సైతం భాగస్వాములు చేసి సినిమా ప్రమోషన్ ను ముందుకు తీసుకెళ్లేందుకు వారు కృషి చేశారు. ఖమ్మంలో ఉన్న విద్యార్థుల చైతన్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రమోషన్ కార్యక్రమాన్ని ముందుగా ఖమ్మం జిల్లాలోని ప్రారంభించామని వారు చెప్పారు. ఈ ప్రమోషన్ కు అనూహ్యపు స్పందన లభించడం పట్ల సంతోషదాయకంగా ఉందని వారు పాత్రధారులు పేర్కొన్నారు. ఈ సినిమాని ఆదరించి చేయూతనివ్వాలని వారు కోరా రూ. ఈ సినిమాకు అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారని చెప్పారు. ఈ ప్రమోషన్ కార్యక్రమంలో కవిత మెమోరియల్ డిగ్రీ మరియు పీజీ కళాశాల కరాస్పాండెంట్ కోట అప్పిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు తోపాటు అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సీక్రెట్ సోల్జర్ సినిమా సెప్టెంబర్ 18న విడుదల కానుంది.




## భట్టుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అత్యంత ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పినపాక, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** పినపాక నియోజక వర్గం కరకగూడెం మండల పరిధిలోని భట్టుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. చిన్నారుల కోలాహలం, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల పౌరాణిక వేషధారణలతో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. ప్రత్యేకించి, చిన్ననాటి శ్రీకృష్ణుడు, రాధాకృష్ణులు గోపికల వస్త్రధారణలో చిన్నారులు చేసిన అల్లరి పాఠశాల ప్రాంగణాన్ని అచ్చం బృందావనాన్ని తలపించేలా మార్చింది. పిల్లలు ధరించిన రంగురంగుల సాంప్రదాయ దుస్తులు, నెత్తిపై నెమలి పింఛాలు, చేతిలో మురళీ వేణువులు ధరించి వారు ప్రదర్శించారుఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను, శ్రీకృష్ణుని బాల్య లీలలను భగవద్గీతా సారాన్ని గురించి వివరంగా తెలియజేశారు. ధర్మ స్థాపన కోసం శ్రీకృష్ణుడు చేసిన బోధనలను, జీవిత సత్యాలను విద్యార్థులకు సులభమైన రీతిలో వివరించారు. మన సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించేలా పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంస్కృతిక స్పృహ నైతిక విలువలు పెంపొందుతాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.చిన్నారులు ప్రదర్శించిన ఆకర్షణీయమైన నృత్యాలు, భక్తి గీతాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాల ప్రాంగణంలో నిజమైన పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.



## అంగరంగ వైభవంగా పోచమ్మ

- **మైసమ్మ బోనాలు.. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాల సమర్పణ**

**కేశంపేట, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** కేశంపేట మండలం కాకునూరు గ్రామంలో పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల బోనాల పండుగను గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను నెత్తిన ఎత్తుకుని డప్పువాయిద్యాలు, డీజే సంగీతాల మధ్య తొట్టెలతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.అనంతరం పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల ఆలయాల వద్ద బోనాలు సమర్పించి, నైవేద్యాలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామంలో పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవార్లను వేడుకున్నారు.గ్రామంలో సాంప్రదాయంగా ప్రతి ఏడాది పోచమ్మ, మైసమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని గ్రామ పెద్దలు తెలిపారు. బోనాల ఊరేగింపులో యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పుల మోతలు, డీజే పాటలతో గ్రామ వీధులు మార్మోగాయి. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామస్తులు సహకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు,ఉప సర్పంచ్ జట్టూరి జయమ్మ నాగిరెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డ్రైవర్ జాగో ఆందోళన్ పేరిట మహాధర్నా

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03, నేటి శుభోదయ :** బి ఎం ఎస్ అనుబంధ తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ఆధ్వర్యంలో తమ న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మహాధర్న నిర్వహించారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో డ్రైవర్ జాగో ఆందోళన్ పేరున నిరసన కార్యక్రమాలు చేపట్టామని ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సి.హెచ్. నందకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓలా, ఉబర్, రాపిడో, వైట్ ప్లేట్ బైకుల నిషేధించాలని కోరారు. ఆటో మీటర్ చార్జీలు 50 రూపాయలకు పెంచాలని అన్నారు.ఎన్నికల హామీలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద 12 వేల రూపాయలు డ్రైవర్లకు చెల్లిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజులు పాలను పూర్తి చేసుకున్న సందర్భంగా సదాశివపేటలో

**సంగారెడ్డి, సెప్టెంబరు 3, నేటి శుభోదయ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు మేరకు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆదేశాలతో, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి నాయకత్వంలో కార్యక్రమం చేపట్టారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి నాగ రాజుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్‌లపై ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ నినాదాలు చేశారు. పలుచోట్ల బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్లు కోవూరు శంకర్‌గౌడ్, నర్సింలు, షేడ్జి, దుబాయ్ వాజిద్, అనిత, విష్ణువ ర్ధన్‌రెడ్డి, ప్రియాంక పవన్, గౌరీదేవి తుల్జారాం, లక్ష్మీప్రియ భరత్, కోఆప్షన్ సభ్యులు రైమత్, వాజిద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్లు గుండు రవి, రాయపాటి రమేష్, శ్రీనివాస్, రాష్ట్ర బీసీ డైరెక్టర్ పట్నం సుభాష్, యూత్ ప్రెసిడెంట్ సజీద్ కాంగ్రెస్ నాయకులు





కోడూరు శరత్‌చంద్ర, మొయిజ్ సాబీర్, విజయ్, తుకారం, కమ్మరి శివశంకర్, లక్ష్మన్ రావు, కళ్యాణ్‌రాజ్, బాబు, సోమశేఖర్, ప్రశాంత్‌గౌడ్, కిరణ్, మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కర్బూజా కాయమీద శ్రీకృష్ణుని అద్భుత చిత్రం

- భక్తితో చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు

**గజ్వేల్, ఆగస్టు 03, నేటి శుభోదయ :** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని అద్భుత రూపాన్ని కర్బూజా కాయమీద అద్భుతంగా చిత్రించి తనకున్న అపారమైన భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ బాల బాలుడే నందగోపాలుడు మురిపాల ముద్దుల యశోదనందనుడు అన్నారు. భక్తితో ప్రతి సంవత్సరం ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించానన్నారు. భగవంతునికి మించిన సేవ మరొకటి లేదన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో గత ముప్పై సంవత్సరాలనుండి నానారకాలుగా చిత్రాలను రూపొందించానన్నారు.



# ప్రజా కోర్టులో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను గద్దెదించాలి
- 1000 రోజుల పాలనలో హామీల అమలులో పూర్తిగా విఫలం
- బీఆర్ఎస్ సమరభేరి దీక్షలో మాజీ మంత్రులు రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్, సెప్టెంబర్ 3 , నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వం 33 నెలలు.. 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'సమరభేరి దీక్ష' చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, మహిళలు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్‌తో పాటు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాలువలను పరిశీలించిన నాయకులు.. కాంగ్రెస్ పాలనలో కాలువల ద్వారా రైతుల పంటలకు సక్రమంగా సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అనంతరం ర్యాలీగా సమరభేరి దీక్షా స్థలానికి చేరుకున్నారు.

**'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ**

దీక్షలో భాగంగా కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తు చేస్తూ 'కాంగ్రెస్ బాకీ కార్డులను' ప్రజలకు పంపిణీ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000 పెన్షన్, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలు అమలు కాలేదని వారు



విమర్శించారు. రైతు భరోసా, రుణమాఫీ, వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, రైతు ఉపాధి హామీ పథకం కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల సాయం, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డు, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల సాయం తదితర హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

**'ప్రజా కోర్టులో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి'**

ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలనపై దృష్టి పెట్టకుండా బూతుల పురాణానికే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ప్రభుత్వ పాలకులు ప్రజా సంక్షేమం కంటే సంపాదన, కమీషన్లపైనే దృష్టి పెట్టారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు బజ్జురు పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, నూతక్కి నర్సింహారావు, నూతక్కి సాంబశివరావు, ముళ్ల రమేష్, ఐలి నరహరి, గుగులోత్ నెహ్రూనాయక్, బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సహ్యాద్రి ఫార్మ్ ని సందర్శించిన డాక్టర్ తుమ్మల యుగంధర్




**మహారాష్ట్ర, ఖమ్మం, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :** మహారాష్ట్ర నాసిక్ లోని సహ్యాద్రి ఫార్మ్ ని గురువారం సందర్శించి రైతుల భాగస్వామ్యంతో అక్కడ అమలు చేస్తున్న పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్ యూనిట్లు,వ్యర్థాల వంటి విధానాలపై పరిశీలించి, అనంతరం ఎండీ విలాస్ షిండే తో ప్రత్యేకంగా సమావేశమైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్. రైతులకు తక్కువ ఖర్చుతో మెరుగైన లాభసాటి పద్ధతులను అమలు చేసి, వ్యవసాయంలో కూరగాయల సాగును విస్తృతం చేసి, నూతన విధానాలు వంటి అంశాలపై చర్చించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్.

# ఖో ఖో టోర్నమెంట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఏఎంసీ చైర్మన్

**ఖమ్మం, సెప్టెంబర్ 3 , నేటి శుభోదయ :** తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్, ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయబాబు జన్మదిన పురస్కరించుకొని కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరు జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్లూరు మండల హైస్కూల్ స్థాయి ఖో ఖో టోర్నమెంట్ ను కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సహకారంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఏర్పాటుచేసిన మండల స్థాయి బాలుర ఖో ఖో టోర్నమెంట్ కల్లూరు మినీ స్టేడియం నందు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగా కల్లూరులో కఖో ఖో టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దృఢత్వానికి తోడ్పడుతాయని విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ఉన్నతంగా రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. క్రీడల్లో రాణించి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు. నిర్వాహకులు కాటేపల్లి కిరణ్ మట్టూరు జనార్దన్ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ పుట్టినరోజుకు



రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. గురువారం జరిగిన పోటీల్లో గెలుపొందిన నాలుగు ఖో ఖో జట్లకు ఆరో తారీకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పొదిలి పద్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోట్రు



అర్జున్ రావు, వైస్ చైర్మన్ శీలం కొటేశ్వరి కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లక్కినేని కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావ, ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగ, కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు,పెద్దబోయిన శ్రీనివాసరావు, తక్కెలపాటి దుర్గాప్రసాద్ ,వేము దినాకర్, మేకల రవికుమార్, మాజీ ఎంపిటిసి కొండూరు కిరణ్ కుమార్,ఖమ్మంపాటి వీరస్వామి, యాస శ్రీకాంత్, ఏనుముల రాము, నోటి కృష్ణారెడ్డి,ఉబ్బన ప్రభాకర్ రావు, మన్నే చంటి బొజ్జయి, తోట సుబ్బారావు ,గిద్దె నాగరాజు , వ్యాయామ ఉపాధ్యాయులు పసుపులేటి వీరరాఘవయ్య,మజ్జు ,అస్సు పాల్గొన్నారు.

# అక్రమార్కుల అడ్డాగా కీసర

- కాసులు కురిపిస్తున్న 'అక్రమ షెడ్లు'
- అధికారుల మౌనం.. అక్రమార్కుల ప్రతాపం
- నోటీసులతో కాలయాపన.. రాత్రికి రాత్రే లేస్తున్న నిర్మాణాలు
- ప్రభుత్వ ఖజానాకు గండి.. ఉన్నతాధికారులు మౌనం
- డిప్యూటీ కమిషనర్ జోనల్ కమిషనర్ల పర్యవేక్షణ శూన్యం
- పత్రికలో కథనాలు వచ్చిన పట్టించుకోని ఉన్నతాధికారులు, రెచ్చిపోతున్న సిబ్బంది





**కీసర , సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :**
కీసర సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు అసలు తగ్గడం లేదు. నిబంధనలను బేఖాతరు చేస్తూ, అధికారుల కనుసన్నల్లోనే ఎలాంటి అనుమతులు లేకుండా భారీ వాణిజ్య షెడ్లు, గోదాములు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కీసర, అహ్మద్‌గూడ, దమ్మాయిగూడ, యాప్రాల్, జవహర్‌నగర్ ప్రాంతాల్లో అనుమతులు లేకుండానే వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలపై స్థానికులు, కాలనీవాసులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పుడు మాత్రం అధికారులు హడావుడిగా నోటీసులు జారీ చేయడం.. పనులు నిలిపివేయించామని రికార్డుల్లో చూపి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. కానీ, క్షేత్ర స్థాయిలో మాత్రం అధికారులు వెళ్లిన మరుక్షణమే పనులు మరింత వేగవంతం కావడం గమనార్హం. పగలు, రాత్రి తేడా లేకుండా నిర్మాణాలు పూర్తవుతున్నా టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులు పట్టించుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'నజరానాలు' చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి . మున్సిపాలిటీ స్థాయి నుంచి కార్పొరేషన్ పరిధిలోకి మారినప్పటికీ అధికారుల అలసత్వ ధోరణిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదని అధికార పార్టీకి చెందిన కొందరు నేతల అండదండలు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కనుసన్నల్లోనే ఈ దందా నడుస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనల ప్రకారం రావాల్సిన రుసుములు, పన్నులు చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోందనే ఆరోపనలున్నాయి.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

టౌన్ ప్లానింగ్ విభాగంలోకాగితాలకే పరిమితమయ్యే నోటీసుల డ్రామాలకు స్వస్తి పలికి, అక్రమంగా వెలుస్తున్న భారీ షెడ్లను తక్షణమే సీజ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న డిప్యూటీ కమిషనర్, సెక్షన్ ఆఫీసర్, ఏసిపి లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉన్నతాధికారులు, విజిలెన్స్ బృందాలు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై భగ్గుమన్న ప్రజాగ్రహం..

- పొట్ట నరేందర్ యాదవ్ నాయకత్వంలో భారీ నిరసన ర్యాలీ – రచ్చబండకు పోటెత్తిన ప్రజలు..





**శేరిలింగంపల్లి , సెప్టెంబర్ 3 , నేటి శుభోదయ :**
తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయం, నెరవేరని హామీలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి గ్రామం కేంద్రంగా నిర్వహించిన ర్యాలీ, రచ్చబండ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. శేరిలింగంపల్లి గ్రామం నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ తారానగర్, హుడా ట్రేడ్ సెంటర్ తదితర ప్రాంతాల మీదుగా కొనసాగింది. బీఆర్ఎస్ జెండాలు, నినాదాలతో ఆయా ప్రాంతాలు మార్మోగాయి. ప్రజలు, యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పొట్ట నరేందర్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారానికే పరిమితమైందని విమర్శించారు. ప్రజల సమస్యలకు సమాధానం చెప్పకుండా 1000 రోజుల విజయోత్సవాల పేరుతో ప్రచారం చేసుకోవడం కాదు ప్రజల మధ్యకు వచ్చి వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా , మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల భారీ స్పందనతో ర్యాలీ, రచ్చబండ కార్యక్రమం విజయవంతమైందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. 1000 రోజుల ప్రచారం కాదు 1000 రోజుల ప్రజల బాధలకు సమాధానం చెప్పాలి" అంటూ శేరిలింగంపల్లి గళం మార్మోగింది.

# అభిజిత్ వీణా పుత్రుడు అన్విత్ నామకరణ మహోత్సవం...

- కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్..



**శేరిలింగంపల్లి , సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :**
అభిజిత్ వీణా దంపతులు వారి స్వగృహంలో అత్యంత వైభవంగా నిర్వహించిన వారి తనయుడు చిన్నారి అన్విత్ ఉయ్యాల మరియు నామకరణ (బారసాల) మహోత్సవ కార్యక్రమానికి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారికి ప్రత్యేక పూజల అనంతరం దివ్య ఆశీస్సులు అందజేస్తూ.. చిన్నారికి ఆయురారోగ్యాలు, ఉన్నత భవిష్యత్తు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, సతీష్ ,ప్రసాద్, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారిని దీవించారు.

# వార్తకు స్పందన.. ప్రజలకు ఊరట!

- షాద్‌నగర్‌లోనే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ అప్రూవల్ సౌకర్యం
- డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కథనానికి అధికారుల స్పందన...
- డ్రడీటీఓ సదానందంకు కృతజ్ఞతలు.. ఎంవీఐ స్వప్న, వాహన దారుల అభినందనలు






**షాద్‌నగర్, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :**
ప్రజా సమస్యలను తన కలం ద్వారా వెలుగులోకి తీసుకువచ్చి.. సంబంధిత అధికారులను స్పందించేలా చేసి.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు మరోసారి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.షాద్‌నగర్ ప్రాంత ప్రజలు గడువు ముగిసిన డ్రైవింగ్ లైసెన్స్‌ల రెన్యువల్ కోసం ఆన్‌లైన్ అప్లికేషన్ అప్రూవల్ నిమిత్తం మణికొండకు వెళ్లాల్సి వస్తున్న ఇబ్బందులపై డాక్టర్ వెంకన్న బాబు రాసిన వార్తా కథనానికి అధికారులు సానుకూలంగా స్పందించారు.షాద్‌నగర్‌లోనే సౌకర్యండాక్టర్ వెంకన్న బాబు కథనంపై స్పందించిన డీటీఓ సదానందం తగిన చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం షాద్‌నగర్ రీజినల్ ఆర్టీవో కార్యాలయంలోనే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్‌కు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్ అప్రూవల్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.దీంతో షాద్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల వాహనదారులకు ఎంతోకాలంగా ఉన్న ఇబ్బంది తొలగిపోయింది. ఇకపై కేవలం అప్రూవల్ కోసం మణికొండకు వెళ్లాల్సిన అవసరం లేకపోవడంతో ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కానున్నాయి.

**ప్రజలకు ఉపయోగపడే కథనాలు రాయడం అభినందనీయం"**
**- ఎంవీఐ శ్రీమతి స్వప్న**

ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి స్వప్న మాట్లాడుతూ.."ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటిని వార్తా కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమైన విషయం. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం మణికొండకు వెళ్లాల్సి వస్తున్న వాహనదారుల సమస్యను డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు తన కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించి షాద్‌నగర్‌లోనే అప్రూవల్ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే ఇలాంటి మంచి కథనాలను మరిన్ని రాయాలని కోరుకుంటున్నాం. డాక్టర్ వెంకన్న బాబుకు అభినందనలు."అని పేర్కొన్నారు.డీటీఓ సదానందంకు ప్రత్యేక కృతజ్ఞతలుప్రజల ఇబ్బందిని అర్థం చేసుకుని, వార్తా కథనంపై స్పందించి షాద్‌నగర్‌లోనే అప్రూవల్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్న డీటీఓ సదానందంకు వాహనదారులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.అధికారులు ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందిస్తే ఎంతటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని వారు పేర్కొన్నారు.కలం కదిలితే.. సమస్యకు పరిష్కారం!ప్రజా సమస్యలను కేవలం వార్తలుగా కాకుండా.. వాటి పరిష్కారానికి దోహదపడే అంశాలుగా తీసుకుని కథనాలు రాయడంలో డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు.ఒక వార్తా కథనం కారణంగా ప్రభుత్వ సేవ ప్రజలకు మరింత చేరువ కావడం హర్షించదగ్గ విషయమని వాహనదారులు పేర్కొన్నారు."ప్రజల సమస్యను గుర్తించడం.. అధికారుల దృష్టికి తీసుకెళ్లడం.. పరిష్కారం లభించేలా నిరంతరం కృషి చేయడం నిజమైన ప్రజా జర్నలిజానికి నిదర్శనం. డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు ఇలాంటి ప్రజోపయోగమైన కథనాలతో సమాజానికి సేవ చేస్తున్నారు" అని పలువురు ప్రశంసించారు.వాహనదారుల హర్షం.. వెంకన్న బాబుకు అభినందనలుషాద్‌నగర్ రీజినల్ ఆర్టీవో కార్యాలయంలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన అప్రూవల్ సౌకర్యాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకుంటున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, స్పందించిన డీటీఓ సదానందం, సహకరించిన ఎంవీఐ శ్రీమతి స్వప్న, ఆర్టీవో కార్యాలయ సిబ్బందికి వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయతకు ఇది ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో మృతిచెందిన కాశీంవలీ కుటుంబానికి బలరాం యాదవ్ ఆర్థిక చేయూత..



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 3, నేటి శుభోదయ :**
కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కాశీం వలీ బ్రెయిన్ స్ట్రోక్ తో ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. వారి ఆర్దిక పరిస్థితి సరిగా లేనందున వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ 15000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. బలరామ్ యాదవ్ ఆర్థిక తోడ్పాటు అందించినందుకు కాశీం వలీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఉదారతను పౌరసమాజం అభినందించారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620